PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 115, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 15 - జూన్ - 2026 , వెల రూ.5/-

## జూలై 9న అయతోల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు!

- ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీకి సంబంధించిన ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించే అంత్యక్రియల పూర్తి షెడ్యూల్‌ను ఇరాన్ అధికారులు ప్రకటించారు.
- అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త వైమానిక దాడుల్లో ఖమేనీ మరణించినట్లు పేర్కొంటూ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఆయన అంత్యక్రియలు ఐదు రోజులపాటు వివిధ నగరాల్లో నిర్వహించనున్నారు. మిగతా 2లో



## యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!

- ఇరాన్‌తో ఒప్పందం కొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం
- నెతన్యాహుకు ట్రంప్ ఫోన్‌లో స్పష్టమైన సందేశం
- 60 రోజుల కాల్పుల విరమణకు ప్రతిపాదనలు



ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. మిగతా 2లో

### తిరుపతి సభ విజయోత్సవం కాదు..

## వెన్నుపోటు ఉత్సవం



- 'క్యాష్--రాజేష్--లోకేష్' ఫార్ములాతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారు
- తిరుపతి సభ రెండేళ్ల విజయోత్సవ సభ కాదు.. ఆరు కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు పొడిచిన సభ.
- సూపర్ సిక్స్ అని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు సూపర్ సైలెంట్ అయ్యారు.
- మేనిఫెస్టోను జేబులో పెట్టి.. ఎర్రబుక్‌ను అరచేతిలో పెట్టుకున్నారు.

తిరుపతిలో ఈ నెల 12న కూటమి ప్రభుత్వం నిర్వహించిన రెండేళ్ల విజయోత్సవ సభ వాస్తవానికి విజయాలను చెప్పుకునే సభ కాదని, ఆరు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన సభ అని వైయస్ఆర్‌సీపీ మిగతా 2లో

### వికసిత్ భారత్ నిర్మాణమే

# మన లక్ష్యం

- నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే పోటీ సామర్థ్యం పెరుగుతుంది
- సుసంపన్న భవిష్యత్ కోసం మానవ వనరులపై పెట్టుబడి పెట్టాలి
- స్పీడ్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఏపీ ప్రత్యేకతలు
- విశాఖలో డీజీ 100ఎక్స్ ఏపీ సదస్సులో మంత్రి నారా లోకేష్
- వికసిత్ భారత్ నిర్మాణమే మన లక్ష్యం. నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే పోటీ సామర్థ్యం పెరుగుతుంది. సుసంపన్న భవిష్యత్ కోసం మానవ వనరులపై పెట్టుబడి పెట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.
- రాష్ట్రంలో ఉన్నత విద్య, డిజిటల్ పరివర్తన, ఆధునిక సాంకేతికత అంశాలపై విశాఖలోని రాడిసన్ బ్లూ రిసార్ట్ లో జరిగిన 'డీజీ 100ఎక్స్ ఏపీ' సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
- మన దేశంలో విద్య, ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న అత్యుత్తమ మేధావుల మధ్య విశాఖపట్నంలో ఉండటం ఆనందంగా ఉంది.

**ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్..**

**ఆర్జీయూకేటీ ఆరేళ్ల బీటెక్ కోర్సు ప్రవేశాల ఫలితాలు విడుదల**

**ఎంపికైన విద్యార్థులు rgukt.in వెబ్‌సైట్ నుంచి లేఖలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**



విశాఖపట్నం: వికసిత్ భారత్ నిర్మాణమే మన లక్ష్యం. నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే పోటీ సామర్థ్యం పెరుగుతుంది. సుసంపన్న భవిష్యత్ కోసం మానవ వనరులపై పెట్టుబడి పెట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, డిజిటల్ పరివర్తన, ఆధునిక సాంకేతికత అంశాలపై విశాఖలోని రాడిసన్ బ్లూ రిసార్ట్ లో జరిగిన 'డీజీ 100ఎక్స్ ఏపీ' సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మిగతా 2లో

### అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి..

## హెల్త్‌కేర్‌లో ప్రెడిక్టివ్ విధానం

**అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సత్యకుమార్**

**ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని వ్యాఖ్య**

**ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య సేవలు అందిస్తున్నామని వెల్లడి**



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తిరుపతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఇదే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించారని గుర్తుచేశారు. గత రెండేళ్ల కాలంలో వైద్య ఆరోగ్య శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు, భవిష్యత్ ప్రణాళికలను మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగి వివరాలను, మిగతా 2లో

## ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొనేలా సన్నద్ధమవ్వండి



- ఏఐపై పట్టుసాధించండి
- సైబర్ నేరాలను అరికట్టండి
- మాదకద్రవ్యాల పీచమణచండి
- నీతి ఆయోగ్ భేటీలో రాష్ట్రాలకు ప్రధాని దిశానిర్దేశం

న్యూఢిల్లీ: నీతి ఆయోగ్ 11వ పాలకవర్గ సమాశంలో రాష్ట్రాలకు దేశం ఎదుర్కొంటున్న పలు సవాళ్లు, రాబోయే సువర్ణావకాశాలపై ప్రధాని మోదీ మిగతా 2లో

## హామీలన్నీ ఉల్లంఘించి ప్రజలను, యువతను, రైతులను జగన్ మోసం చేశారు.

**వెన్నుపోటు, గొడ్డలివేటుకు జగన్ బ్రాండ్ అంబాసిడర్**

- కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని వెల్లడి
- జగన్ రెడ్డి కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- డీఎస్సీ, పోలీసు ఉద్యోగాలతో పాటు అనేక హామీలను ఇప్పటికే అమలు చేశామని స్పష్టం



ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిన జగన్ ను మించిన వెన్నుపోటుదారుడు మరొకరు లేరని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "వెన్నుపోటుకు, గొడ్డలివేటుకు జగన్ రెడ్డి మిగతా 2లో

### విద్యాశాఖను చెడగొట్టాలని

## లోకేశ్‌కు ఆ శాఖ అప్పగించారా ?

**లోకేశ్‌కు అందుకే ఆ శాఖ అప్పగించారా?**

- ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు
- రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని తెలిపారు.
- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉందా కూటమి ప్రభుత్వ వెన్నుపోట్లపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాం.



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శనివారం బొత్స సత్యనారాయణ విశాఖపట్నంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల మిగతా 2లో

## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు



- సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందన్న షర్మిల
- అప్పులు చేయడంలో ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని ఎద్దేవా
- పాలన అంతా మాయాబజార్ లా కనిపిస్తోందని విమర్శ

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో... ఏపీ కాంగ్రెస్ చీఫ్ మిగతా 2లో

- చంద్రబాబూ.. ఈ హామీలన్నీ ఏమయ్యాయని ప్రజలు అడుగుతున్నారు
- రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ప్రతి కుటుంబాన్నీ మోసం చేశారు
- చెప్పిన మాటలకు.. చేసిన పనులకు ఏమాత్రం పొంతనే లేదు
- ప్రతి క్షణం మోసం, దగా, స్కామ్‌ల మయం.. డీఎస్సీలోనూ అక్రమాలు
- రెండేళ్లుగా పచ్చి అబద్ధాల ప్రచారం, మోసం, కక్ష సాధింపులు, వివక్ష, అరాచకాలు, రెడ్‌బుక్ పాలన
- కుప్పకూలిన వ్యవస్థలు.. ఎవరికీ రక్షణ లేదు.. జంగిల్ రాజ్‌లా రాష్ట్రాన్ని నడుపుతున్నారు
- అమరావతి నిర్మాణం పేరుతో అంతులేని అవినీతి.. అన్నింటా మాఫియాతో దోపిడీ
- ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి.. పేదరికం బుసలు కొడుతోంది

### రెండేళ్ల నారాసుర పాలన..

## రాష్ట్రానికి, ప్రజలకు వెన్నుపోటు

**రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రాన్ని జంగిల్ రాజ్‌గా మార్చారు**

**చెప్పిన మాటలకు.. చేసిన పనులకు ఏమాత్రం పొంతనే లేదు**

**సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ సహా 143 హామీలిచ్చారు**



ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ 143 హామీలు ఇచ్చిన చంద్రబాబునాయుడు ఈ రెండేళ్లలో వాటిని అమలు చేయకుండా అటు రాష్ట్రానికి, ఇటు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండి పడ్డారు. రెండేళ్ల నారాసుర పాలన రాష్ట్రానికి, ప్రజలకు వెన్నుపోటు పొడిచిందన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఇంటింటికీ బాండ్లు రాసిచ్చి మరీ మిగతా 2లో

## ఏపీ లిక్కర్ స్కామ్‌లో అంతిమ లబ్ధిదారుడు జగనే



- మద్యపాన నిషేధం చేస్తామని మద్యాన్ని పూర్తిగా ఆదాయ వనరుగా మార్చుకున్నారని గత వైసీపీ ప్రభుత్వంపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు దోచుకొని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.

మద్యపాన నిషేధం చేస్తామని మద్యాన్ని పూర్తిగా ఆదాయ వనరుగా మార్చుకున్నారని గత వైసీపీ ప్రభుత్వంపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్రస్థాయిలో మిగతా 2లో

# ఇంద్రకీలాద్రిపై సూర్యోపాసన సేవ



విజయవాడ, జూన్ 14 (నేటి శుభోదయ):-శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో ఆదివారం ఉదయం సూర్యోపాసన సేవ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. లోక కల్యాణార్థం, భక్తుల క్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులందరూ పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు అరుణ పారాయణం, మహాసౌర పారాయణం, సూర్య అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు చేశారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం సూర్యోపాసన వల్ల ఆరోగ్యం, తేజస్సు, మానసిక ప్రశాంతత లభిస్తాయని పండితులు తెలిపారు. ముఖ్యంగా ఆదివారం సూర్యుడికి ప్రీతికరమైన రోజు కావడంతో ఈ సేవకు విశేష ప్రాధాన్యతఉంది. సూర్యోపాసన అనంతరం కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక హారతులు సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విశేష దినాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సూర్యోపాసన వంటి ఆర్జిత సేవల్లో పాల్గొనాలనుకునే భక్తులు ముందస్తుగా అధికారిక మనమిత్ర వాట్సాప్ సేవలు ద్వారా లేదా దేవస్థానం కౌంటర్ల వద్ద టికెట్లు పొందవచ్చు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చక బృందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆదిత్యుని కృపకు పాత్రులయ్యారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ జగన్మాత సన్నిధి



విజయవాడ, జూన్ 14 (నేటి శుభోదయ):-ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఆదివారం తెల్లవారుజాము నుండి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ఈవో వీకే శీనా నాయక్ ఉదయం నుండే భక్తులకు కల్పిస్తున్న వసతులను స్వయంగా పర్యవేక్షించారుఈవో కొండపైన, కొండ కింద ఉన్న క్యూ లైన్లు, ప్రధాన ఆలయ ప్రాంగణం, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాలను నిశితంగా పరిశీలించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల కోసం ఏర్పాటు చేసిన:ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాలు,సురక్షిత మంచినీటి పంపిణీ వ్యవస్థ,ఉచిత అన్నప్రసాద వితరణ, కేంద్రాలను ఆయన తనిఖీ చేసి, భక్తులకు ఎలాంటి కొరత లేకుండా నిరంతరాయంగా సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.?పర్యటనలో భాగంగా ఈవో క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడారు. దర్శన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాలపై భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్లు నెమ్మదించిన చోట, రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో భక్తులకు సత్వర సేవలు అందించేలా అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.? కొండపై భక్తుల రద్దీ అంచనాలకు మించి ఉండటంతో, క్యూ లైన్లలో ఒత్తిడిని తగ్గించేందుకు దర్శన టికెట్ల అమ్మకాలను నిలిపివేయించారు. టికెట్లు లేని సామాన్య భక్తులందరికీ సత్వరమే, సులభంగా అమ్మవారి దర్శనం లభించేలా క్యూ లైన్లను క్రమబద్ధీకరిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.?అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధుల్లో నిమగ్నమవ్వాలని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.ఆలయధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), సభ్యులు రాఘవరాజు తదితరులు క్యూ లైన్లు క్రమబద్ధీకరణ చేశారు.

# ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ, జూన్ 14 (నేటి శుభోదయ):-ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# తెలుగు మహిళ సెంట్రల్ నియోజకవర్గ నూతన అధ్యక్షురాలిగా పైడి తులసి నియామకం

**మహిళల అభ్యున్నతికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్దపీట బొండా ఉమా**



విజయవాడ, జూన్ 14 (నేటి శుభోదయ):-అజిత్ సింగ్‌నగర్‌లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళ నూతన కమిటీ అధ్యక్షురాలిగా మాజీ కార్పొరేటర్ శ్రీమతి పైడి తులసి ని నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పార్టీ అనుబంధ విభాగాలన్నింటినీ పునర్వ్యవస్థీకరించడం జరిగిందన్నారు, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన మహిళా నాయకురాలు దాసరి ఉదయశ్రీ కి గతంలో మహిళా కమిటీ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించామని, అనంతరం ఆమెను రాష్ట్ర కమిటీలోకి సిఫారసు చేయగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారని తెలిపారు.పార్టీ విధానమైన “ఒక వ్యక్తికి ఒకే పదవి” సూత్రంలో భాగంగా మహిళా కమిటీకి కొత్త అధ్యక్షురాలిని నియమించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు, గతంలో కార్పొరేటర్‌గా, అనంతరం మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం కలిగిన పైడి తులసి ని అధ్యక్షురాలిగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.మహిళల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లడంలో మహిళా కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఉమా అన్నారు.పార్టీ నాయకత్వంపై నమ్మకంతో మహిళా నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు, మహిళా కమిటీకి త్వరలో ప్రధాన కార్యదర్శిని కూడా నియమిస్తామని, నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన పైడి తులసి కి పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు వీరమాచినేని లలిత, ఎరుబోతు శ్రావణి మోదుగుల తిరుపతమ్మ, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ కార్యదర్శిూని. గౌసియా, కార్యనిర్వహణ కార్యదర్శి పలగాని భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకురాలు బోను వెంకాయమ్మ, 63వ డివిజన్ అధ్యక్షుడు లబ్బా వైకుంఠం, మోత్కూరి కాసిం, దాసరి కనకారావు, బెజ్జం జైపాల్, కోలా శ్రీను, బాబు, ఆరుమళ్ళ గోపిరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగపూర్ కు చేరుకున్న నారా చంద్రబాబు నాయుడు

సింగపూర్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, “నేటి శుభోదయ” ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: రెండు రోజుల పర్యటనలో భాగంగా సింగపూర్‌కు ఆదివారం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం.సింగపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు.తమతో పాటు తమ కుటుంబ సభ్యులతో తరలి వచ్చి సీఎంకు స్వాగతం పలికిన తెలుగు కుటుంబాలు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ఫోటోలు దిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.







# నేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- మీకోసం నిర్వహిస్తాం-కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



మచిలీపట్నం: జూన్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )ఈ నెల 15వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయని,కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# రజక అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**విద్యాభివృద్ధికి సామాజిక సంఘాల సహకారం అభినందనీయం ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ, జూన్ 14 (నేటి శుభోదయ):-27వ డివిజన్ దుర్గాపురం రజక కళ్యాణమండపంలో రజక అభ్యుదయ సంఘం అధ్యక్షులు వల్లూరు మధుసూదనరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని రజక అభ్యుదయ సంఘం సభ్యులకు 25 మందికి స్కాలర్‌షిప్‌లు, 150 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ రజక అభ్యుదయ సంఘం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కాలర్‌షిప్‌లు అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి సంఘం సభ్యులు పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం, వైద్య ఖర్చులకు సహకారం, ఉచిత వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలోని బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడతాయని, ఇతర కమ్యూనిటీ సంఘాలు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు వస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని,ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా సామాజిక సంస్థలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా సమాజ అభివృద్ధి వేగవంతమవుతుందని ఉమా తెలిపారు.అలాగే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా వసతులు కల్పించబడుతున్నాయని చెప్పారు. విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమైన వెంటనే అవసరమైన నోట్‌బుక్స్, విద్యా సామగ్రి అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని ఉమా వివరించారు.ఈ కార్యక్రమంలో గుండవరపు వెంకటేశ్వరరావు, చాగంటిపాటి బేబీ సరోజిని, బలుగూరి రాజేంద్రప్రసాద్, డివిజన్ అధ్యక్షులు జయరాజు, జనరల్ సెక్రటరీ మల్లంపల్లి సురేష్, కొండపల్లి నాని, విజయలక్ష్మి, ప్రభాకర్, వలివేటి శ్రీనివాసరావు, ఆవులమంద మారుతి, సింహాచలం, హరి, రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన పటమట లంక గ్రామదేవత గంగానమ్మ తల్లి సంబరాలు

**ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేసిన ఎమ్మెల్యే గద్దె**



విజయవాడ, జూన్ 14 (నేటి శుభోదయ):-పటమటలంక గంగానమ్మ సంబరాలు మన సంస్కృతికి నిదర్శనమని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. తూర్పులోని పటమటలంకలో నెలకొని ఉన్న గంగానమ్మ అమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గంగానమ్మ తల్లి 47వ సంబర మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ఆలయంలోని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా డప్పులు, వాయిద్యాలు, మంగళ వాయిద్యాలతో గంగానమ్మ ఆలయం పరిసరాలు గంగానమ్మ నామస్మరణతో మారుమ్రోగాయి. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ గంగానమ్మ సంబరాలు అంటే ఒక పూజ మాత్రమే కాదని, పేద, గొప్ప అనే తేడా లేకుండా అందరం ఒకటేనని చెప్పే గొప్ప సంస్కృతి అని అన్నారు. స్థానికులు అందరూ గత 47 సంవత్సరాలుగా కలిసిమెలిసి ఉంటూ ఒకే మాటతో, భక్తితో గంగానమ్మను పూజించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని, మనం నివశించే ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆ గంగానమ్మను కోరుకున్నానని గద్దె అన్నారు.ఈ కార్యక్రమములో చెన్నుపాటి గాంధీ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,టైలర్ శ్రీను, చిలకలపూడి లక్ష్మణ, గోపి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం కార్యకర్త సునీల్ తల్లికి 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసిన గద్దె క్రాంతికుమార్



విజయవాడ, జూన్ 14(నేటి శుభోదయ):-రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించిన దివ్యాంగుడు, తెలుగుదేశం కార్యకర్త మద్దాల సునీల్ తల్లి మద్దాల విజయలలితకు ఆదివారం గద్దె క్రాంతికుమార్ 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తూర్పు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగుడు, తెలుగుదేశం కార్యకర్త సునీల్ శనివారం గుంటూరు జిల్లా మేడికొండూరు సమీపంలో పాలవాగు అడ్డరోడ్డు వద్ద ఘోర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించారు. గద్దె క్రాంతి కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి, తక్షణ సహాయం క్రింద 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సునీల్ పట్ల తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమములో మల్లెల లక్ష్మీనారాయణ, వడ్లపట్ల గోపాలకృష్ణ, జాస్తి సాంబశివరావు, కోనేరు రాజేష్, ఉప్పలపాటి దుర్గాప్రసాద్, నాదెళ్ల రాజేష్, కొర్రపాటి సురేంద్ర, జాస్తి సురేష్ తదిరులు పాల్గొన్నారు.

# పోరంకి అభివృద్ధికి ప్రజల సహకారమే బలం

**- పెనమలూరు, ఎమ్మెల్యే బోడే ప్రసాద్**



పోరంకి, జూన్ 14 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ) కోటి వ్యయంతో నిర్మించిన మూడు సిమెంట్ రోడ్లను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దాదాపు 20 నుంచి 30 సంవత్సరాలుగాస్త్ర శిథిలావస్థకు చేరుకుని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లను పూర్తిగా తొలగించి ఆధునిక సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమానికి హాజరై ఘన స్వాగతం పలికిన పోరంకి ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పోరంకి బిడ్డగా నేను ఎప్పటికీ మీ ప్రేమాభిమానాలకు రుణపడి ఉంటాను. ప్రతి ఎన్నికలోనూ నాపై చూపిస్తున్న విశ్వాసానికి ఎంత చేసినా ఋణం తీర్చుకోలేను అని ఎమ్మెల్యే బోడె పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు,పోరంకి,యనమలకుదురు, తాడిగడప ప్రాంతాల్లో సుమారు రూ.100 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు,ఇప్పటికే అనేక పనులు పూర్తయ్యాయని,మరికొన్ని పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు.ఇటీవల కురిసిన తొలి వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో బురద రోడ్లు తీవ్ర ఇబ్బందులు కలిగించడంతో ప్రజలు రోడ్ల నిర్మాణం కోసం విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు,గత రెండేళ్లలో భారీగా నిధులు ఖర్చు చేయడంతో కొంత నిధుల కొరత ఏర్పడినప్పటికీ,మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం నడవడానికి కూడా వీలు లేని బురద రోడ్లపై తాత్కాలిక ఉపశమనంగా గ్రావెల్, జీఎస్బీ మెటీరియల్ వేయించి ప్రజలకు ఇబ్బందులు తగ్గించే చర్యలు చేపట్టామని తెలిపారు,సుమారు రూ.3.5 కోట్ల వ్యయంతో వందకు పైగా రోడ్ల అభివృద్ధికి టెండర్లు ప్రక్రియలో ఉన్నాయని,రాబోయే నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.ప్రస్తుతం తాత్కాలికంగా మెటీరియల్ వేసిన రోడ్లను భవిష్యత్తులో శాశ్వత సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తాడిగడప మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తూ,అభివృద్ధిలో ముందువరుసలో నిలిపేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# గుడివాడ లో అర్నా స్పోర్ట్స్ అకాడమీలో ఫ్లడ్ లైట్స్ వెలుగులో బీచ్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

**-పాల్గొన్న 30 టీమ్‌లు...పోటీలు ప్రారంభించిన సీఐ హనీష్.-క్రీడలు యువతలో ఐక్యత, సహనం, పోటీత్వం పెంపొందిస్తాయి: సిఐ హనీష్.-విజేతలకు నగవద్దు బహుమతుల ప్రకటించిన అకాడమీ డైరెక్టర్ విక్రమ్ శ్రీహర్ష.-గుడివాడ నుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం: విక్రమ్ శ్రీహర్ష**



గుడివాడ, జూన్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) “క్రీడలు యువతలో ఐక్యత, సహనం, పోటీత్వాన్ని పెంపొందిస్తాయని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సి. ఐ. హనీష్ అన్నారు. శనివారం ఆర్నా స్పోర్ట్ అకాడమీ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిస్తూ యువతను క్రీడల వైపు మళ్లిస్తుండడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆర్నా అకాడమీ మరింత వృద్ధి చెంది అనేక టోర్నమెంట్లు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించాలని సిఐ ఆకాంక్షించారు. మెట్రో నగరాలకే పరిమితమైన క్రీడలను చిన్న పట్టణాలకు సైతం అందించాలని లక్ష్యంతో గుడివాడలో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభించినట్లు విక్రమ్ హర్ష తెలిపారు. క్రీడాల అభివృద్ధి, క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో గుడివాడ నుండి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అకాడమీ డైరెక్టర్ విక్రమ్ హర్ష పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న పలువురు జాతీయ క్రీడాకారులను ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ విక్రమ్ శ్రీహర్ష అభినందించారు.విశ్రాంత డైట్ ప్రిన్సిపల్ జి. వెంకటేశ్వరావు, వెన్ననపుడి ప్రధానోపాధ్యాయులు ఎన్.వై. మాధవ కుమార్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. గుడివాడ డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఢిల్లీ లో జరగబోయే సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఢిల్లీ లో జరగబోయే సమావేశంలో పాల్గొనేందుకు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ బయల్దేరి వెళ్లారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఢిల్లీ విమానాశ్రయం చేరుకున్నారు.వీరితో పాటు ఇతర శాసనసభ్యులు , జనసేన పార్టీ ముఖ్య నాయకులు, ఇతరులు పాల్గొన్నారు..

## "పలువురు వైసిపి కార్యకర్తలను పరామర్శించిన వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు"



(పెంటపాడు జూన్ 14 అవినాష్ మారంపూడి నేటి శుభోదయ): పార్టీ కోసం కష్టపడిన వారికోసం తాను ఎప్పుడు ముందుంటానని ఆ బాధ్యత నేను తీసుకుంటానని వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురామనాయుడు అన్నారు. శుక్రవారం పెంటపాడు గ్రామంలో పలు వైసిపి పలువురు కార్యకర్తలను పరామర్శించారు. ముందుగా గురువారం జరిగిన "వెన్నుపోటుకు రెండేళ్లు" వైసిపి బైక్ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆ ర్యాలీలో మోటర్ సైకిల్ మీద నుంచి పడిపోయిన పెంటపాడు గ్రామానికి చెందిన కొవ్వూరు అప్పిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ నిన్న జరిగిన ర్యాలీలో పడిపోవడం దురదృష్టకరమని పెద్ద ప్రమాదం తప్పిందని పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయనకు ధైర్యం చెప్పారు. తరువాత ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న పెంటపాడు గ్రామ పంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ కొవ్వూరు ప్రసాద్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. తాను ఎప్పుడు అండగా ఉంటానని అధైర్య పడవద్దు అని మీకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం వైసీపీ కార్యకర్త వెలగల లింగారెడ్డి భార్య ఇటీవల మరణించారు. ఈ విషయం తెలిసి ఆ కుటుంబానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మీకు ఏ ఆపద వచ్చినా నన్ను కలవాలని చెప్పారు. అనంతరం రెండు సంవత్సరాలుగా మంచాన బారిన పడి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన కూనగరపేట కు చెందిన వైసీపీ కార్యకర్త ఉండ్రాజువరపు గోపి కుటుంబానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. తాను మీకు ఎప్పుడు అండగా ఉంటానని నా తరపున ఈనెల పదివేల రూపాయలు మందులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం ఐదు నెలలు ప్రతినెల పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. మీకు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని నా సహాయం నేను చేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం ఇటీవల మరణించిన వేలమ పేటకు చెందిన డాక్టర్ సి.ఎస్ ప్రకాశరావు కుటుంబానికి వెళ్లి పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి పెంటపాడు మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గొర్రెల శ్రీనివాస్, నల్లమిల్లి విజయ నంద రెడ్డి (అంజి), కర్రి వరహాలు రెడ్డి, కర్రి పృథ్వి కుమార్ రెడ్డి, ద్వారంపూడి కిరణ్ కుమార్ రెడ్డి, మాకినీడి సతీష్, బర్ల జయరాంబాబు, మారంపూడి ఏసుదాసు, కొలుపూరు శివకిరణ్, కలిసెట్టి తాతారావు, కొవ్వూరు శివారెడ్డి, పాలకోడేటి సురేష్, గెద్దాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## "వైసీపీ కార్యకర్త ఉండ్రాజవరపు గోపికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు"



పెంటపాడు జూన్ 14 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) పెంటపాడు గ్రామం కోనాగరపేట వైసీపీ కార్యకర్త ఉండ్రాజవరపు గోపి బ్రెయిన్ స్ట్రోక్ తో మంచాన బారినపడి అనారోగ్యంతో రెండు సంవత్సరములుగా బాధపడుతున్నారు. ఈ విషయం తెలిసి శనివారం వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురామనాయుడు ఆ కుటుంబానికి వెళ్లి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని, పార్టీ కోసం పనిచేసిన వారిని ఎవరిని వదిలిపెట్టనని ఆయన ఈ నెల మందులు నిమిత్తం 10000/- వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం ఆదివారం పదివేల రూపాయలు వైసీపీ నాయకులు కొవ్వూరి శివారెడ్డి ద్వారా పంపించడం జరిగింది. ఆ పదివేల రూపాయలను వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బర్ల జయరాంబాబు, గ్రామ సెక్రటరీ కర్రీ పృథ్వి కుమార్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ కర్రి వరహాల రెడ్డి, కొవ్వూరి భాస్కర్ రెడ్డి, 11వ వార్డు మాజీ మెంబర్ మారంపూడి ఏసుదాసు, కొలుపూరి శివకిరణ్, ఉండ్రాజవరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై జగన్ విష ప్రచారం ప్రశ్నిస్తున్నది ప్రభుత్వాన్ని కాదు. రాజ్యాంగాన్నే!

### గొడ్డలి గ్యాంగ్ చేస్తూన్నా విష ప్రచారంపై విరుచుకుపడ్డ, ,



పాతర్లరమేష్ .అమరావతి జూన్ 14 రాష్ట్రంలో డీఎస్సీ ఫలితాలపై జగన్ అండ్ గొడ్డలి గ్యాంగ్ చేస్తున్న రాద్ధాంతం చూస్తుంటే, ఒక విషయం స్పష్టంగా అర్థమవుతోందని. వారు ప్రశ్నిస్తున్నది నారా లోకేష్‌ను కాదని ... చంద్రబాబు నాయుడిని కాదని... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కూడా కాదని,వాళ్లు ప్రశ్నిస్తున్నది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగాన్నే అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాతర్లరమేష్ మండిపడ్డారు అమరావతి లో ఆదివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ వ్యవస్థ ప్రకారం నియామకాలు జరిగితే, వాటిని తప్పుబట్టడం అంటే సామాజిక న్యాయాన్ని ప్రశ్నించడమేనని. రిజర్వేషన్ల కారణంగా ఎవరో ఉద్యోగం పొందారని విమర్శించడం అంటే వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అవమానించడమేనని ఆయన విమర్శించారు ఇన్నాళ్లు అంబేద్కర్ పేరు చెప్పుకుని రాజకీయాలు చేసిన వైసిపి పేటీఎం బ్యాచ్ , ఇప్పుడు అదే అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడటం ఎంతటి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు డీఎస్సీలో ఎంపికైన వేలాది మంది యువతీ యువకులు కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు సంపాదించారని. వారి విజయాన్ని అభినందించాల్సిన ప్రతిపక్షం, రాజకీయ లబ్ధి కోసం వారి అర్హతలను ప్రశ్నించడం దుర్మార్గమన్నారు .అసలు జగన్ అండ్ గొడ్డలి గ్యాంగ్‌కు సమస్య డీఎస్సీ కాదని. యువతకు ఉద్యోగాలు రావడమే సమస్య అని. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి వేలాది ఉద్యోగాలు భర్తీ చేయడం జగన్ అండ్ కో పేటియం బ్యాచ్ జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు .రిజర్వేషన్లపై అనుమానాలు సృష్టించడం, ఎంపికైన అభ్యర్థులపై మచ్చ వేయడం, రాజ్యాంగబద్ధ ప్రక్రియను రాజకీయ రంగు పులమడం ప్రజలు గమనిస్తున్నారని ఆయన విమర్శించారు.అంబేద్కర్ గారిని గౌరవించడం అంటే ఆయన ఫోటోకు పూలమాల వేయడం కాదని. ఆయన రచించిన రాజ్యాంగాన్ని, ఆయన కల్పించిన సామాజిక న్యాయ వ్యవస్థను గౌరవించడమని ఆయన తెలిపారు .డీఎస్సీని ప్రశ్నించే ముందు జగన్ అండ్ గొడ్డలి గ్యాంగ్ ఒక విషయం గుర్తుంచుకోవాలని.మీరు విమర్శిస్తున్నది ఒక ప్రభుత్వాన్ని కాదని.మీరు ప్రశ్నిస్తున్నది భారత రాజ్యాంగాన్నే అని పాతర్లరమేష్ మండిపడ్డారు..

# పశుపోషక రైతులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న

**: గార్లదిన్నె పశువైద్యాధికారి రమేష్ "మాటలు చెప్పేవారు చాలామంది ఉంటారు. అవసర సమయంలో సేవలు అందించేవారే నిజమైన వైద్యులు. అలాంటి సేవాభావంతో పశుపోషక రైతులకు అండగా నిలుస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయి."**



గార్లదిన్నె, నేటి శుభోదయ ::: మండలంలో పశుపోషక రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించి పశువుల ప్రాణాలను కాపాడుతున్నారు డాక్టర్ రమేష్. సేవాభావంతో పశుసంపద అభివృద్ధికి కృషి చేస్తూ రైతుల మన్ననలు పొందుతున్న ఆయన సేవలపై ప్రత్యేక కథనం.

-- అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందన

పశువులకు అనారోగ్యం లేదా ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా వెంటనే స్పందించి చికిత్స అందిస్తూ డాక్టర్ రమేష్ రైతుల విశ్వాసాన్ని పొందుతున్నారు. అత్యవసర సమయాల్లో ఆయన అందించే సేవలు అనేక పశువుల ప్రాణాలను కాపాడుతున్నాయని రైతులు చెబుతున్నారు.

- వ్యాధి నివారణకు విస్తృత టీకా కార్యక్రమాలు

లంపీ స్కిన్, ఎఫ్ఎమ్‌డీ, హెమరేజిక్ సెప్టీసీమియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ టీకా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వ్యాధులపై రైతులకు అవగాహన కల్పిస్తూ పశుసంపద రక్షణకు కృషి చేస్తున్నారు.

- మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు

మండలంలోని దూర ప్రాంత గ్రామాల్లో కూడా పశువైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతి రైతుకు వైద్య సహాయం చేరేలా కృషి చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నమ్మకమైన వైద్యుడిగా గుర్తింపు పొందుతున్నారు.

- పాడి పశువుల ఉత్పాదకత పెంపునకు మార్గదర్శనం

సమతుల్య ఆహారం, పశుగ్రాస నిర్వహణ, దూడల సంరక్షణ, మెరుగైన పాల ఉత్పత్తి పద్ధతులపై రైతులకు సూచనలు అందిస్తున్నారు. దీంతో పాడి రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా లాభపడుతున్నారు.

- కృత్రిమ గర్భధారణతో మెరుగైన జాతుల అభివృద్ధి

కృత్రిమ గర్భధారణ సేవలను సమర్థవంతంగా అమలు చేస్తూ మెరుగైన జాతి పశువుల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ సేవల ద్వారా రైతులకు అధిక ఉత్పాదకత కలిగిన పశువులు అందుబాటులోకి వస్తున్నాయి.

- ప్రభుత్వ పథకాల అమలులో చురుకైన పాత్ర

పశుసంవర్ధక శాఖ అందించే వివిధ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులకు చేరేలా కృషి చేస్తున్నారు. ఆరోగ్య శిబిరాలు, ఉచిత మందుల పంపిణీ, టీకా కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

- ల్యాబ్ పరీక్షలతో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ

అనారోగ్యానికి గురైన పశువుల నుంచి రక్త నమూనాలు సేకరించి సింగనమల ల్యాబ్‌కు పంపించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయన ల్యాబ్ నివేదికల ఆధారంగా వ్యాధిని ఖచ్చితంగా గుర్తించి సరైన చికిత్స అందించడంతో పశువులు త్వరగా కోలుకుంటున్నాయి. దీంతో రైతులకు ఆర్థిక నష్టం తగ్గడంతో పాటు పశుసంపద ఆరోగ్యం మెరుగుపడుతోంది.

- సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు చేరువ

మొబైల్ ఫోన్ ద్వారా సలహాలు అందిస్తూ, పశువుల ఆరోగ్య సమస్యలపై తక్షణ సూచనలు ఇస్తున్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి రైతులకు డాక్టర్ రమేష్ మరింత చేరువయ్యాతున్నారు.

- రైతుల నమ్మకాన్ని గెలుచుకున్న సేవాభావం

డాక్టర్ రమేష్ రైతుల సమస్యలను ఓర్పుతో వింటూ తక్షణ పరిష్కారాలు సూచించడం, ప్రతి పశువును తన బాధ్యతగా భావించి సేవలందించడం వల్ల డాక్టర్ రమేష్ రైతుల అభిమానాన్ని సంపాదించారు. పశుపోషక రైతులకు నమ్మకమైన వైద్యుడిగా, పశు సంపదకు రక్షకుడిగా నిలిచారు..




## 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘన విజయం



ఖమ్మం, కామంచికల్, నేటి శుభోదయ ::: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్ పి హెచ్ ఎస్ ), కామంచికల్‌లో 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 24 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు (హెచ్‌ఎం), జి. రామమూర్తి, ఎం. అనంతరాములు, ఎం.డి. ఉమర్ , టి. వీరయ్య , ఎం.డి. షమీమ్ తలత్, టి. బుచ్చిబాబు, పి. ప్రసూన, ఎం. రోహిణి, వై. ప్రేమలత , ఎ. రమాదేవి లను పూలతో ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి, మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల ముఖాముఖి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా 2001-2002 బ్యాచ్ నుండి పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన బొడా రమేష్ ప్రస్తుతం వరంగల్‌లో ఐటీ సీఐగా విధులు నిర్వహిస్తున్నారని, అలాగే యాట, రంగారావు, మలోత్ రమేష్, భూక్య ఉపేందర్ పోలీసు శాఖలో,మేకల సైదులు ఆర్మీ డిపార్ట్మెంట్ లో,భూక్యా వీరన్న బిహెచ్ ఈ ఎల్ ఢిల్లీలో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రాగి సత్యనారాయణ, అంబేద్కర్, పుల్లారావు, కొప్పెర సత్యనారాయణ, నామాల నాగరాజు, షేక్ జానీ తదితరులు ప్రైవేట్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి బ్యాచ్‌కు మంచి గుర్తింపు తీసుకు వచ్చారని, మగవారికేమి తక్కువ మేము కావంటూ,ఆడపిల్లలు స్వంత వ్యాపారంలో ఎదిగిన వారిలో కల్యాణి,పద్మజ,జ్యోతి,విప్రో లో సుజాత,కొందరు వ్యవసాయ రంగంలో ఎదిగిన వారు కూడా ఉన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని పూర్తిగా 2001-2002 బ్యాచ్ విద్యార్థులు, విద్యార్థినులే స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చుకొని నిర్వహించడం విశేషం. వివిధ జిల్లాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థినులు కూడా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.మధ్యాహ్న భోజనానంతరం ఉపాధ్యాయుల సన్మానం, మాటామంతీ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం టీ బ్రేక్ తర్వాత అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. పాఠశాల రోజుల సరదా జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా గడిపారు. తదనంతరం వినోద కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం కార్యక్రమాన్ని ముగించారు.ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ అందరి హృదయాలలో చిరస్మరణీయ జ్ఞాపకంగా నిలిచింది.

## బత్తాయి రైతు సోదరులకు డాక్టర్ ఆర్ఎస్ఎస్ సూచనలు

**- దేశీ గోశాల వ్యవసాయ ఉత్పత్తులు ప్రకృతి ప్రసాదించిన వరం లాంటివి**

**- బత్తాయి రైతులకు అగ్నిపుత్ర, సూర్యపుత్ర, భూమిపుత్ర ఒక వరం లాంటివి**




అనంతపురం, నేటి శుభోదయ :: బత్తాయి సాగులో అధిక దిగుబడులు సాధించి నాణ్యమైన ఫలాలను ఉత్పత్తి చేయాలంటే ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను రైతులు వినియోగించుకోవాలని డాక్టర్ రామిశెట్టి శివశంకర్ (ఆర్.ఎస్.ఎస్) సూచించారు. ముఖ్యంగా అగ్నిపుత్ర, సూర్యపుత్ర, భూమిపుత్ర ఉత్పత్తులు బత్తాయి రైతులకు వరం లాంటివని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, నేలలో పోషకాల కొరత, పూత రాలిక, కాయ రాలిక వంటి సమస్యలు బత్తాయి రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అగ్నిపుత్ర మొక్కలలో ఒత్తిడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని, సూర్యపుత్ర మొక్కల ఎదుగుదలతో పాటు పుష్పించే సామర్థ్యాన్ని పెంచుతుందని వివరించారు.అదేవిధంగా భూమిపుత్ర నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచి వేర్ల అభివృద్ధికి దోహదపడటంతో పాటు మొక్కలకు అవసరమైన పోషకాలను న వ ం ర్థ వ ం తం గా అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ మూడు ఉత్పత్తులను శాస్త్రీయ పద్ధతిలో వినియోగించడం ద్వారా కాయల నిల్వ శాతం పెరిగి, ఫలాల నాణ్యత మెరుగుపడి రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉ ం ట ా య ని చెప్పారు.బత్తాయి తోటల్లో నేల సార పరీక్షలు నిర్వహించడం, సమతుల్య ఎరువుల వినియోగం, సూక్ష్మపోషకాల అందజేత, డ్రిప్ ఇరిగేషన్ వంటి పద్ధతులను పాటిస్తే మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. రైతులు వ్యవసాయ నిపుణుల సలహాలతో సాగు పద్ధతులను అనుసరిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని పేర్కొన్నారు.వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలను రైతులకు చేరవేసి వారి ఆదాయాన్ని పెంచడమే తన లక్ష్యమని డాక్టర్ ఆర్.ఎస్.ఎస్ తెలిపారు. బత్తాయి రైతుల అభివృద్ధికి అవసరమైన సాంకేతిక సలహాలు, మార్గదర్శకాలు అందిస్తూ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటానని ఆయన తెలియజేశారు.రైతుల అభివృద్ధే వ్యవసాయాభివృద్ధికి పునాది.







## ఒద్దులమేరక గలో నూతనంగా నిర్మించిన గంగానమ్మ ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-ఆలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.-అమ్మవారికి తొలి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము గ్రామ అభివృద్ధి, ప్రజల సుఖిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు**



నందివాడ, జూన్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నందివాడ మండలం ఒద్దులమేరక గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగానమ్మ ఆలయాన్ని గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము నేడు ఘనంగా ప్రారంభించారు. ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో గంగానమ్మ తల్లికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తొలి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన గంగానమ్మ ఆలయాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బూరగడ్డ శ్రీకాంత్, చాట్రగడ రవి, సన్యాసిరావు, రవి, రాధాకృష్ణ, ఏసుపాదం, ఇల్లా నరేష్ బాబు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు మాగంటి రాజు, పెద్దిబోయిన శివయ్య, పల్లపోతు నాంచారయ్య, పెద్దిబోయిన చిన్న వెంకటేశ్వరరావు, పెద్దిబోయిన ఆంజనేయులు, పంది శ్రీనివాసరావు, పెద్దిబోయిన సుబ్బారావు, పెద్దిబోయిన ఆశీర్వాదం, మెరుగుమాల శ్రీనివాసరావు, పెద్దిబోయిన సాంబశివరావు, రమేష్, గౌతమ్ తదితరులు హాజరయ్యారు. గ్రామస్తులు, భక్తులు, ఆలయ పర్యవేక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్య వచ్చిన వెంటనే స్పందించే వైద్యుడు



నేటి శుభోదయ):నాకు వద్ద 20 ఆవులు ఉన్నాయి. పశువులకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా డాక్టర్ రమేష్ వెంటనే స్పందించి చికిత్స అందిస్తారు. ఇటీవల ఒక పశువు అనారోగ్యానికి గురికాగా సరైన సూచనలు, వైద్యం అందించి కాపాడారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా రైతులకు అందుబాటులో ఉండటం అభినందనీయం. ఆయన సేవల వల్ల మా పశుసంపద ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆర్థికంగా కూడా మాకు మేలు జరుగుతోంది

## సమస్య తెలిసిన వెంటనే రమేష్ సార్ స్పందిస్తున్నాడు



నేటి శుభోదయ):పశుపోషణే మా కుటుంబ జీవనాధారం. మా వద్ద 18 బర్రెలు, 100 గొర్రెలు ఉన్నాయి. పశువులకు ఏ సమస్య వచ్చినా డాక్టర్ రమేష్ వెంటనే స్పందించి చికిత్స అందిస్తారు. ఇటీవల అనారోగ్యానికి గురైన మా గొర్రెకు సకాలంలో చికిత్స చేసి కాపాడారు. రైతుల సమస్యలను తమ సమస్యలుగా భావించి సేవలందిస్తున్న డాక్టర్ రమేష్ వంటి అధికారులు ఉండటం మా అదృష్టం.- రైతు తాతయ్య, మర్తాడు గ్రామం

## పశుపోషక రైతులకు మెరుగైన సేవలందించడమే నా లక్ష్యం



నేటి శుభోదయ):పశుపోషక రైతులకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడం నా బాధ్యత. వ్యాధుల నివారణ, మెరుగైన చికిత్స, కృత్రిమ గర్భధారణ, టీకా కార్యక్రమాల ద్వారా పశుసంపద అభివృద్ధికి కృషి చేస్తున్నాను. రైతులు తమ పశువుల ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ఏ సమస్య వచ్చినా వెంటనే పశువైద్యులను సంప్రదిస్తే ఆర్థిక నష్టాలను నివారించవచ్చు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నాను.

# జన నాయకా, జేజేలు తెలంగాణ భవిష్యత్తుకు '65 వసంతాలు'

### --- ప్రజల అండగా వర్ధిల్లు నూరేళ్ళ నిండుగా ప్రజాపథంలో 65 వసంతాల 'భట్టి' ప్రస్థానం స్ఫూర్తిదాయకం

### - తెలంగాణ ప్రగతి రథసారథికి జన్మదిన జేజేలు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: తెలంగాణ రాజకీయ యవనికపై ప్రజల నాడిని పట్టి చూసి, వారి గుండె చప్పుడును పాలనా విధానాలుగా మలచగల అరుదైన ప్రజా నాయకుడు మల్లు భట్టి విక్రమార్క. కేవలం అధికార పీఠాలకే పరిమితం కాకుండా, నిరంతరం జనం మధ్య నడుస్తూ, జనంతోనే శ్వాసిస్తూ అసాధారణ ప్రజాదరణను సొంతం చేసుకున్నారాయన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రభుత్వ ప్రధాన విప్, డిప్యూటీ స్పీకర్‌గా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎల్పీ నేతగా, ప్రతిపక్ష నాయకుడిగా ఆయన అందించిన సేవలు రాజకీయ శ్రేణులకు దిక్సూచిగా మారాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రిగా అత్యంత కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, రాష్ట్ర సమగ్ర పునర్నిర్మాణానికి ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. జూన్ 15, 2026 సోమవారం ఆయన 65వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ సందర్భాన ఆయన బాల్య ప్రస్థానం, సుదీర్ఘ ప్రజా పోరాటాలు, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పరిపాలనా విధానాలపై "నేటి శుభోదయ" ప్రతినిధి మాధవరావు యెగినాటి తో ముఖాముఖిగా నిర్వహించిన సందర్భంగా ప్రత్యేక కథనం.

- కష్టాల కొలిమిలో కాగిన నాయకత్వం

మల్లు భట్టి విక్రమార్క 1961 జూన్ 15న ఖమ్మం జిల్లా వైరా మండలం పరిధిలోని స్నానాల లక్ష్మీపురం అనే ఒక సాధారణ గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మల్లు అఖిలాండ, మల్లు మాణిక్యం. తండ్రి మాణిక్యం వ్యవసాయ వృత్తిని కొనసాగిస్తూనే గ్రామీణ వైద్యుడిగా (ఆయుర్వేదం) పేదలకు ఎనలేని సేవలు అందించేవారు. నాటి సామాజిక-ఆర్థిక అసమానతలు, రవాణా సౌకర్యాల లేమి వంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూనే భట్టి విక్రమార్క తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. పాఠశాలకు వెళ్లేందుకు ప్రతిరోజూ కాలినడకన దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ బాల్య అనుభవాలు, పల్లెటూరి కష్టాలు ఆయనలో క్షేత్రస్థాయి ప్రజల అవసరాలు, అణగారిన వర్గాల సమస్యలపై లోతైన సానుభూతిని, అవగాహనను నింపాయి. అందుకే భట్టి విక్రమార్క కి ప్రజల కష్టాలు కేవలం అధికారుల నివేదికల ద్వారా 'వినిపించేవి' కావు. స్వయంగా 'అనుభవించినవి.



- కాంగ్రెస్‌కు జీవం పోసిన చారిత్రక 'పీపుల్స్ మార్చ్' ఒక నిశ్శబ్ద విప్లవం

రాజకీయాల్లో యాత్రలు చేయడం ఒక ఎత్తు, కానీ భట్టి విక్రమార్క చేపట్టిన "పీపుల్స్ మార్చ్" పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రను మలుపు తిప్పిన ఒక మైలురాయి. 2019లో కాంగ్రెస్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ, అధిష్ఠానం ఆదేశంతో సీఎల్పీ నేతగా భట్టి బాధ్యతలు చేపట్టి, అసెంబ్లీలో నాటి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గర్జించారు. ఆ గర్జనే క్షేత్రస్థాయిలో 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రగా రూపాంతరం చెందింది. 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో ప్రారంభమైన ఈ సుదీర్ఘ పాదయాత్ర 109 రోజుల పాటు, 36 నియోజకవర్గాల్లోని 600 పైగా గ్రామాలను తాకుతూ 1,365 కిలోమీటర్ల మేర సాగింది. ఎండను, వానను లెక్కచేయక సాగిన ఈ యాత్రలో నాటి ధరణి పోర్టల్ లోపాలు, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దగాను ప్రజల తరఫున నిలబడి ఎండగట్టారు. దేవరకొండ సమీపంలో 1,000 కిలోమీటర్ల మైలురాయి దాటినందుకు గుర్తుగా ప్రత్యేక స్థూపాన్ని ఆవిష్కరించారు. జూలై 2, 2023న ఖమ్మంలో రాహుల్ గాంధీ సమక్షంలో ముగిసిన ఈ యాత్రే, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసింది.

- అధికార హోదాను దాటిన మానవత్వం గంగూబాయి, లక్ష్మీబాయిలపై ఆదరణ

భట్టి విక్రమార్క రాజకీయ ప్రస్థానం అంతా మానవీయ కోణంతో కూడుకున్నది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆదిలాబాద్ జిల్లా దేవగూడ గ్రామంలో గంగూబాయి, లక్ష్మీబాయి అనే ఇద్దరు సామాన్య ఆదివాసీ మహిళలు ఆయనకు ఆతిథ్యమిచ్చి, ఆత్మీయంగా చద్ది అన్నం పెట్టారు. సహజంగా నాయకులు ఎన్నికల తర్వాత ఇవన్నీ మర్చిపోతుంటారు. కానీ, భట్టి విక్రమార్క తాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అత్యున్నత బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆ పేద మహిళలను మరువలేదు. తన కుమారుడి వివాహ వేడుకకు వారిని ప్రత్యేకంగా హైదరాబాద్‌కు రప్పించి, సముచితంగా గౌరవించి తన అపూర్వమైన మానవీయ కోణాన్ని చాటుకున్నారు. అధికార హోదాలు మారినా ఆత్మీయత మారదని నిరూపించిన అరుదైన ప్రజా నాయకుడు ఆయన.

- నిద్రలేని రాత్రులు- ఆర్థిక క్రమశిక్షణ

ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క ముందున్నది పూలపాన్పు కాదు. ముళ్ల బాట. గత పాలనలోని అస్తవ్యస్తమైన ఖజానా స్థితిని ఏమాత్రం దాచకుండా, పూర్తి పారదర్శకతతో రాష్ట్ర ప్రజల ముందు ఆర్థిక శ్వేతపత్రం రూపంలో ఉంచడం ఆయన నిఖార్సైన నిజాయితీకి నిదర్శనం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి ప్రగతి వైపు నడిపించేందుకు, ఈ 30 నెలల స్వల్ప కాలంలో తెలంగాణ భవిష్యత్తు కోసం ఆయన వందల రోజుల పాటు నిద్రలేని రాత్రులు గడిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు నెల మధ్యలో కూడా జీతాలు రాని దుస్థితి ఉండేది. కానీ భట్టి ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ వల్ల నేడు తెలంగాణలో నెల తిరిగేసరికి, ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు పడుతున్నాయి. ఈ ఒక్క మార్పు చాలు ఆయన పాలనా దక్షతకు నిలువెత్తు సాక్ష్యం.

-- రేవంత్, భట్టి జోడెడ్ల పాలన -- 2047 నాటికి గ్లోబల్ ఎకానమీగా తెలంగాణ

నేడు తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రధాన కారణం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అద్భుత సమన్వయం. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న 'జోడెద్దులు'గా వీరిద్దరూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు, ఆశయాలకు ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క తనదైన మేధోమథనంతో బలమైన ఆర్థిక చేదోడును అందిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 2047 నాటికి తెలంగాణను త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సుదీర్ఘ, ప్రతిష్టాత్మక లక్ష్యానికి కావలసిన పక్కా వ్యూహాత్మక ప్రణాళికల రూపకల్పనలో భట్టి విక్రమార్క అత్యంత కీలక భూమిక పోషిస్తున్నారు.

- సమగ్ర ప్రగతి మహిళా సాధికారతకు 'హరిత శక్తి' ఊతం

ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గ అభివృద్ధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ప్రజా రంజక పాలన వరకు భట్టి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. పేదవాడి సొంతింటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇళ్లు, అన్నదాతల కళ్లలో ఆనందం చూసే రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన ఉచిత బస్సు ప్రయాణం, సింగరేణి కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాల పెంపు. ఇలా ప్రతి పథకంలోనూ ఆయన సమతుల్యత స్పష్టంగా గోచరిస్తుంది. ముఖ్యంగా ఇంధన శాఖ మంత్రిగా భట్టి ఆలోచనల నుంచి పుట్టిన సోలార్ ప్రాజెక్టులు కేవలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కావు. అవి మహిళా సాధికారతకు సరికొత్త చిరునామాలు. స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న సోలార్ ప్లాంట్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. ఒకప్పుడు ఉపాధి కోసం ఎదురుచూసిన చేతులే నేడు 'హరిత శక్తి'ని ఉత్పత్తి చేస్తూ ఆర్థిక స్వేచ్ఛను, ఆత్మవిశ్వాసాన్ని అనుభవిస్తుండటం ఒక విప్లవాత్మక మార్పు. తెలంగాణలో పేదవాడికి పెద్దపీట వేసే ఆదర్శవంతమైన 'ఇందిరమ్మ రాజ్యం' స్థాపించడమే పరమ లక్ష్యంగా భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి, త్యాగ నిరతికి నిలువెత్తు రూపం శ్రీమతి సోనియా గాంధీ దిశానిర్దేశం, దేశవ్యాప్తంగా జనం కోసం నడుస్తున్న నిరంతర జననేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తున్నారు. పాలన అంటే అధికార ప్రదర్శన కాదు. బాధ్యతాయుతమైన సేవ అని నిరూపించిన అరుదైన వ్యక్తిత్వం ఆయనది. సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి జోడెద్దులా రాష్ట్రాన్ని నడిపిస్తూ, జనం నడుమ నడుస్తూ, వారి కన్నీళ్లను తుడిచే భట్టి విక్రమార్క గ నేడు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకు ఒక నమ్మకమైన భరోసాగా, ధీశాలిగా నిలిచారు. ఈ 65వ జన్మదినోత్సవ శుభ సందర్భాన, తెలంగాణ ప్రగతి రథసారథి, ప్రజా హృదయ విజేత అయిన ఆ జననాయకుడికి తెలంగాణ సమాజం ముక్తకంఠంతో హృదయపూర్వక జన్మదిన జేజేలు పలుకుతోంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 2047 నాటి డాలర్ ఎకానమీ ఆర్థిక లక్ష్యాన్ని ముద్దాడుతూ మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిద్దాం మరి.



## ఎస్ ఐ ఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### -పెనమలూరు మండల తాహసిల్దార్ రాజు




పెనమలూరు, జూన్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఎస్. ఐ. ఆర్. పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని పెనమలూరు తహసీల్దార్ రాజు అన్నారు. కానూరు వి. ఆర్. సిద్దార్ధ కళాశాల ఆడిటోరియంలో తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ అధ్యక్షతన బూతు లెవెల్ ఏజెంట్లకు, బూతు లెవెల్ ఆఫీసర్లకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఎస్ఐఆర్ ఓటర్ నమోదు 2002 తర్వాత మరల 2026 సంవత్సరంలో నిర్వహిస్తున్నారు. ఈ ఓటర్ నమోదు ప్రక్రియపై బూతు ఏజెంట్లు మరియు ఆఫీసర్లు అవగాహన పెంచుకొని ఎక్కడ ఆరోపణలకు అవకతవకలుగు తావు లేకుండా ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మీకు ఎటువంటి సందేహాలు, సలహాలు, కావాలన్నా తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. బూతులు ఏజెంట్లు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమలు ప్రభాకర్, వెలగపూడి శంకర్ బాబు, కోయ ఆనంద్ ప్రసాద్, మారుపూడి ధన కోటేశ్వరావు, కర్మికొండ సురేష్, వడ్డీ జీవ, బిజెపి నాయకులు పువ్వాడ కృష్ణమోహన్, శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొరువాడ గ్రామంలో జూదం ఆడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడి..

### - 14 మంది అరెస్ట్, రూ.1,80,000 నగదు స్వాధీనం



( నేటి శుభోదయ జూన్ : 15 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మరియు అనకాపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ ఎం.శ్రావణి వారి ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అణచివేతలో భాగంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా కె.కోటపాడు సిఐ కృష్ణ వారి పర్యవేక్షణలో, ఏ.కోడూరు ఎస్సై కె.సంతోష్ కుమార్ వారు తమ సిబ్బందితో కలిసి నిన్న రాత్రి కొరువాడ గ్రామంలో మెరుపు దాడి నిర్వహించారు.?గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న జూద స్థావరంపై దాడి చేసి, నిర్వాహకులతో పాటు మొత్తం 14 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.1,80,000/- (ఒక లక్షా ఎనభై వేల రూపాయలు) నగదుతో పాటు జూదానికి ఉపయోగించిన ఇతర సామాగ్రిలను స్వాధీనం చేసుకున్నారు. ?ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, జిల్లాలో చట్టవిరుద్ధమైన జూదం, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అనైతిక పనుల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఎక్కడైనా జూదం ఆడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.?కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## సమాజ శాంతి, భద్రత కోసం అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు



( నేటి శుభోదయ జూన్ : 15 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఆదివారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు, పెందుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సతీష్ కుమార్ వారి మార్గదర్శకత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర రావు వారు మరియు లక్ష్మి వారు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి, మంచి ఆలోచనలతో సమాజంలో సజ్జనులుగా మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరి నడవడికను పోలీసులు తరచూ గమనిస్తారని, ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే, వారి ప్రవర్తన కుటుంబాలపై, సమాజంపై ప్రతిబింబిస్తుందని గుర్తు చేశారు. కుటుంబ సభ్యుల గౌరవం, సమాజంలో మంచి పేరు పొందాలంటే, సన్మార్గంలో నడవడం మాత్రమే మార్గమని తెలియజేశారు. పోలీసులు వారికి మంచి జీవన శైల... క్రమశిక్షణతో కూడిన నడవడిక, సమాజానికి ఉపయుక్తంగా ఉండే పనులు చేయాలని ప్రోత్సహించారు. సమాజ శాంతి, భద్రత కోసం అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) పై బి ఎల్ ఏ - 2 కార్యశాల




( నేటి శుభోదయ జూన్ : 15 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) బూత్ స్థాయి నుండి కార్యకర్తలు పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉత్తరాంధ్ర ఇంచార్జి సురేంద్ర మోహన్, బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ విజయానంద్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుమేరకు గాజువాక పాతకర్ణవని పాలెం శ్రీ కృష్ణదేవరాయ కల్యాణ మండపం లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై నియోజకవర్గం స్థాయి బి ఎల్ ఏ -2 కార్యశాల సమన్వయ సమావేశం జరిగింది. నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమనికి బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉత...



## మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

### - జూన్ 15వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ- సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ

### - రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

### - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, నేటి శుభోదయ ::: మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ. నేడు అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, మరియు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళలు సుదూర గ్రామాలు మరియు మండలాల నుండి వస్తున్నందున, ప్రజా భద్రత దృష్ట్యా మరియు వడదెబ్బను నివారించడానికి, సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు, పి.డి.ఓలకు సూచించారు.

## విద్యతోనే అన్ని రంగాల్లోనూ అందలం

### - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

### పేదల విద్యకు ప్రోత్సాహమివ్వాలన్నది నా తండ్రి ఎస్ఆర్ఆర్ ఆశయం



-పెనుకొండ, నేటి శుభోదయ ::: విద్యతోనే అన్ని రంగాల్లోనూ అందలానికి చేరుకోగలమని, సామాజిక, రాజకీయ గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా పేదల విద్యకు ప్రోత్సాహిస్తున్నామన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన కురుబ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యతోనే అన్ని విధాలా గుర్తింపు లభించడమే కాకుండా పేదరికాన్ని సులభంగా అధిగమించొచ్చునన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి పేరు మీద ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ స్థాపించి విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహమిస్తున్నామన్నారు. ఏటా ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు మార్కులే ముఖ్యం కాదని, నైతిక విలువలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. కురుబలు విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ బోధన

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగం గాడిన పడిందని మంత్రి సవిత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులతో అత్యుత్తమ బోధన అందిస్తున్నారన్నారు. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ రూ.15 వేల చొప్పున అందజేస్తున్నామన్నారు. ఎంజేపీ గురుకులాల్లో చదివే విద్యార్థులకు విద్యా బోధనతో పాటు క్రీడల్లోనూ రాణించేలా స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ షూట్లు కూడా ఇస్తున్నామన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేశ్ వంద రోజుల ప్రణాళికతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల కంటే అత్యధిక ఫలితాలు సాధించారనన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో రక్షణతో కూడిన అత్యుత్తమ బోధన అందిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

84 మంది విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలు

తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా రాయలసీమకు చెందిన 84 మంది కురుబ, కురుమ, కురవ విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలకు మంత్రి సవిత అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదవి, టెన్త్ లో 580 మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులకు రూ.25 వేల చొప్పున రూ. 6.50 లక్షల నగదు పురస్కారాల అందజేశారు. ఇంటర్ లో 950 మార్కులు సాధించిన 59 మంది విద్యార్థులకు రూ. 50 వేల చొప్పున రూ.29.50 లక్షలు అందజేశారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు కూడా అందజేస్తున్నామన్నారు. తన తండ్రికి విద్య అంటే ఎంతో మక్కువని, అన్ని దానాల్లో కంటే విద్యాదానం గొప్పదని భావించేవారని, అందుకే ఆయన పేరు మీద చదువులో రాణించే పేద విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు తల్లిదండ్రులు దైవ స్వరూపాలని పేర్కొంటూ, విద్యార్థులతో మంత్రోచ్చరణాల తమను కన్నవారి కాళ్లు కడిగించారు. ప్రతిభ పురస్కారాల ప్రదానం అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర కురబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, విద్యార్థులు, తల్లింద్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మాయితో ప్రేమ.. ఆంటీతో సహజీవనం.. చివరికి!!!



( నేటి శుభోదయ జూన్ : 15 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) మన్యం జిల్లా పాలకొండలో మాజీ వాలంటీర్ బిడ్డిక ఉషారాణి (32) హత్య కేసులో నిందితుడు భువనేశ్వర్ను మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉషారాణిని ప్రేమిస్తూనే, ఇద్దరు పిల్లలున్న స్టాఫ్ నర్సు కృపారాణితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. విషయం తెలిసి పెళ్లి చేసుకోవాలని ఉషారాణి ఒత్తిడి చేయడంతో.. కృపారాణి, తేజేశ్వరరావులతో కలిసి ఉషారాణికి నిద్రమాత్రలు కలిపిన కూల్డ్రింక్ ఇచ్చి, ఆమెను ఊపిరి ఆడకుండా చేసి చంపేశారు. చేతులను కట్టేసి అనంతరం మృతదేహాన్ని చెరువులో పడేశారు.

## జుట్టు కోసం కొబ్బరినూనెను వాడాలా.. లేక కొబ్బరిపాలనా..?



జుట్టు పొడవుగా, ఒత్తుగా ఉండేలా ఎన్నో రకాల ఉత్పత్తులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మీరు మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఈ ఫ్యాన్సీ ఉత్పత్తులను ఉపయోగిస్తుంటే, మీరు తప్పనిసరిగా అందులో మార్పులు చేయవలసి ఉంటుంది. జుట్టు అందాన్ని పెంపొందించుకోవడానికి ఒకవైపు మార్కెట్‌లో లభించే కెమికల్ ప్రొడక్ట్స్‌ను వాడుతూనే, మరోవైపు కొందరు ఇంటి నివారణల సాయం కూడా తీసుకుంటారు. జుట్టు సంరక్షణ పేరు వినగానే చాలా మందికి కొబ్బరినూనె గుర్తుకు వస్తుంది. దేశంలోని చాలా మంది ప్రజలు కొబ్బరి నూనెతో తలకు మసాజ్ చేయడానికి ఇష్టపడతారు. ఇది మీ జుట్టును మూలాల నుండి కండిషన్ చేస్తుంది మరియు పోషణను కూడా అందిస్తుంది. అయితే మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను కూడా అప్లై చేసుకోవచ్చు. ఆరోగ్యకరమైన జుట్టు కోసం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలు.. రెండింటిలో ఏది వాడాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం. ఈ రోజుల్లో, చాలా మంది జుట్టుకు నూనె రాయడానికి ఇష్టపడటం లేదు. అటువంటి పరిస్థితిలో మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను అప్లై చేయవచ్చు. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ జుట్టుకు అంతర్గత పోషణను అందిస్తాయి. అయితే, పొడవాటి జుట్టు కోసం మనం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలను అప్లై చేయాలా అనే ప్రశ్న తరచుగా చాలా మంది మనస్సులో ఉంటుంది. ఆరోగ్యకరమైన జుట్టు కోసం మీరు ఈ రెండింటిలో దేనిని అప్లై చేయాలి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నూనె మీ జుట్టును లోపలి నుండి కండిషన్ చేయడానికి సహాయపడుతుంది. పొడి, దెబ్బతిన్న మరియు నిస్తేజమైన జుట్టు కోసం కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్, విటమిన్లు ఇ మరియు కె మరియు ఐరన్ పుష్కలంగా ఉంటాయి, దీని కారణంగా తలకు మరియు జుట్టుకు అవసరమైన పోషణ లభిస్తుంది. కొబ్బరి నూనెలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉంటాయి, దీని కారణంగా ఇది చుండ్రు మరియు ఇతర స్కాల్ప్ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో, రుతుపవనాల సమయంలో స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌ను నివారించడానికి మీరు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. మీరు వేడి స్టైలింగ్ సాధనాలను ఉపయోగించే ముందు కొబ్బరి నూనెను కూడా ఉపయోగించవచ్చు. ఇది మీ జుట్టు పొడవకుండా కాపాడుతుంది. కొబ్బరి పాలు దాని మాయిశ్చరైజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి, ఇవి మీ తల చర్మం మరియు జుట్టును హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతాయి. మీ జుట్టు చాలా పొడిగా లేదా నిర్జీవంగా ఉంటే, మీరు కొబ్బరి పాలతో హెయిర్ మాస్క్‌ని సిద్ధం చేసుకోవచ్చు. కొబ్బరి పాలలో విటమిన్ సి, ఇ, బి1, బి3, బి5 మరియు బి6 వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అదనంగా, ఇందులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం మరియు సెలీనియం కూడా ఉంటాయి, ఇది మీ జుట్టును ఆరోగ్యంగా మరియు మృదువుగా చేస్తుంది. కొబ్బరి పాలలో పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది, దీని కారణంగా జుట్టు నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, జుట్టు రాలడాన్ని నివారించడం ద్వారా జుట్టు పెరుగుదలను పెంచడంలో సహాయపడుతుంది.

## ఈ హెర్బల్ డ్రింక్స్ తీసుకోండి

### కొలెస్ట్రాల్ మరియు గుండె సమస్యలకు చెక్ పెట్టండి.!



మనం ఉన్న ఈ ఆధునిక కాలంలో జీవన శైలి మరియు చెడు ఆహార అలవాట్ల వలన ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాం.అందులో చాలా మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారు. గుండె సమస్యలు వచ్చేందుకు చాలా కారణాలు కూడా ఉన్నాయి. అయితే గుండె రక్తనాళాల్లో ఫలం అనేది పేరుకుపోయి దానికి అడ్డుపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ మరియు కాల్షియం ఇతర రక్త భాగాలలో కూడా తయారు అవుతుంది. అలాగే రక్తనాళాల్లో మందపాటి పోర అనేది ఏర్పడడం వలన కూడా రక్తప్రసరణ జరగదు. దీనిని నియంత్రించేందుకు ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తీసుకోవడం చాలా అవసరం. ఇది కొలెస్ట్రాల్ ను బయటికి పంపేందుకు,హృదయ ఆరోగ్యాన్ని కాపాడేందుకు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు మనం చూద్దాం.. నిమ్మరసం ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఈ నిమ్మ రసాన్ని గనక తీసుకున్నట్లయితే గుండె ఆరోగ్యంగా మారుతుంది. అలాగే ఇది గుండె రక్తనాళాలను సహజంగానే బాగుచేస్తుంది. నిమ్మకాయ లో ఉండే సిట్రస్ యాసిడ్ ఫలకాన్ని తొలగించి రక్తప్రసరణకు ఎంతో మేలు చేస్తుంది. దీని వలన జీవ క్రియ కూడా ఎంతో మెరుగ్గా ఉంటుంది. అలాగే గుండె ఆరోగ్యం కూడా ఎంతో బాగుంటుంది.. పసుపు, మిరియాల పాలు : దీనిలో యాంటీ ఇన్ఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఈ పాలను తీసుకున్నట్లయితే రక్తనాళాల్లో ఫలకం అనేది తయారవ్వకుండా చూస్తుంది. అంతేకాక గుండె సమస్యల ప్రమాదాలను కూడా నియంత్రిస్తుంది. అయితే ఒక గ్లాసు వేడి పాలల్లో కొద్దిగా పసుపు మరియు చిటికెడు మిరియాల పొడిని వేసుకొని తాగితే చాలా మంచిది ఉసిరి రసం : ఉసిరి రసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనిని కూడా కాళీ కడుపుతో తీసుకున్నట్లయితే గుండె కండరాలు ఎంత మెరుగ్గా తయారవుతాయి. అలాగే కొలెస్ట్రాల్ మరియు వాపు ను కూడా నియంత్రిస్తుంది మెంతుల నీరు : మెంతులను గనక నానబెట్టుకొని ఆ నీటిని కనుక తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తుంది. మెంతులను రాత్రి టైం లో నీటిలో నానబెట్టుకొని ఉదయం లేవగానే తీసుకుంటే మంచిది. దీని వలన రక్తనాళాల్లో పోర అనేది తగ్గుతుంది.అలాగే గుండె పనితీరు కూడా ఎంతో మెరుగుపడుతుంది వెల్లుల్లి టీ : వెల్లుల్లి ఆరోగ్యానికి ఎంతో మంచిది. వెల్లుల్లి గుండె ఆరోగ్యానికి కూడా ఎంతగానో రక్షిస్తుంది. దీనిని టీ రూపంలో తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ కూడా తగ్గి రక్తనాళాల మందాన్ని కూడా నియంత్రిస్తుంది. మీరు ప్రతిరోజు గనుక గార్లిక్ టీ ని తీసుకున్నట్లయితే రక్తనాళాల్లోని అడ్డంకులు కూడా సహజంగా తొలగిపోతాయి గ్రీన్ టీ : గ్రీన్ టీ ని తీసుకోవటం వలన బరువు కూడా తొందరగా తగ్గుతారు. అలాగే గుండె రక్తనాళాలను శుద్ధి చేయటానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే బ్రేక్ ఫాస్ట్ తర్వాత ఒక కప్పు గ్రీన్ టీ తీసుకున్నట్లయితే గుండె రక్తనాళాలు ఎంతో శుభ్రంగా ఉంటాయి. అలాగే గుండె సమస్యలు కూడా దూరం అవుతాయి. అల్లం దాల్చిన చెక్క టీ : గుండె ఆరోగ్యాన్ని రక్షించడంలో ఈ రెండు కూడా ముందు వరుసలో ఉంటాయి. అలాగే అల్లం రక్తనాళాల వాపును కూడా నియంత్రిస్తుంది. అయితే దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. అంతేకాక రక్త ప్రసరణ కూడా ఎంతో మెరుగుపడేలా చేస్తుంది. ఈ రెండిటిని కలిపి టీలా చేసుకొని తాగినట్లయితే మీ బాడీలోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది.అలాగే గుండె రక్తనాళాలు సక్రమంగా పని చేయటంలో కూడా సహాయం చేస్తుంది

## ఈ ఐటమ్స్ తో కలిపి టీ తాగుతున్నారా.. అయితే జర జాగ్రత్త



చాలా మంది ఉదయం టీతో ప్రారంభిస్తారు. కొంతమందికి ఇది చాలా ఇష్టం, వారు రోజుకు చాలా కప్పుల టీ తాగుతారు. కొందరికి టీతో పాటు ఏదైనా తినే అలవాటు ఉంటుంది. వీటిలో రోటీ, బిస్కెట్లు లేదా పకోడాలను ఇష్టపడతారు. టీతో కొన్ని పదార్థాలు తినడం ప్రమాదకరం, అయితే టీతో పాటు తీసుకుంటే చాలా తీవ్రమైనది కావచ్చు. ఈ విషయం ఏంటో తెలుసుకుందాం చాలా మంది టీ, స్నాక్స్ కలిసి తినడానికి ఇష్టపడతారు. ఇంట్లో అతిథులకు టీతోపాటు పకోడాలు కూడా ఇస్తారు, అయితే ఈ కాంబినేషన్ అనేక సమస్యలను పెంచుతుందని చాలా తక్కువ మందికి తెలుసు. నిజానికి, టీతో పాటు ఉప్పు లేదా గింజలు తినడం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఏదైనా ఉప్పగా ఉండే పదార్థం టీతో ప్రతిస్పందిస్తుంది, దీని వలన కడుపు నొప్పి వస్తుంది. టీలో టానిన్లు ఉంటాయి, ఇవి ఉప్పులో ఉండే ఇనుము మరియు ఇతర పోషకాలను నాశనం చేస్తాయి. టీతో పకోడీలు తింటే జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. ఇది అనేక ఇతర కడుపు సంబంధిత సమస్యలను కలిగిస్తుంది, కాబట్టి టీతో ఉప్పు లేదా శనగ పిండి పదార్థాలను ఎప్పుడూ తినకూడదు. పుల్లటి చీజ్ లేదా నిమ్మకాయతో చేసిన ఏదైనా టీతో తినకూడదు. నిజానికి, నిమ్మలో ఉండే ఆమ్ల మూలకాలను కలపడం ద్వారా టీ కడుపులో ఆమ్లాన్ని సృష్టించగలదు. దీని కారణంగా గుండె మంట సంభవించవచ్చు.

# ఏ వయసులో ఏ ఆహారం

ఆహారానికి వయసు ఉండదు కానీ, ఏ వయసుకు తగ్గ ఆహారం ఆ వయసులో తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయంటున్నారు పోషకాహార నిపుణులు. ఎదిగే వయసు పిల్లలు తీసుకోవలసిన ఆహారంలో ఉండవలసినవి వృదులు తీసుకోవలసిన ఆహారం ఒకటి కాదు. అదేవిధంగా టీనేజీ అమ్మాయిలు, యాభైలలో ఉండే స్త్రీలు వేర్వేరు ఆహారాలు తీసుకోవాలి. ఇంతకీ ఏ వయసు వారు ఏ ఆహారం తీసుకుంటే మంచిదో చూద్దామా? ఇప్పుడు పిల్లలు తినే ఆహారంలోప్రోటీన్లు తక్కువబీ పిండి పదార్థాలు, కొవ్వులు ఎక్కువ ఉంటున్నాయి. ఇలాంటి ఆహారం తినటం వల్ల వయసుకు తగిన పెరుగుదల ఉండదు. అధిక బరువు, హార్మోన్లలో మార్పుల లాంటి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి ఈ వయసు నుంచే సమతులాహారం ఇస్తూ ఆహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోగలిగితే భవిష్యత్తులో హైపర్‌టెన్షన్, మధుమేహం, రక్తపోటు మొదలైన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి కాబట్టి గుడ్లు, ఆకుకూరలు, తాజాపళ్లు, కూరగాయలు˘బాదం, వాల్‌నట్స్, వేరుసెనగ˘గోధుమలు, పెసలు, పాలు, వెన్న, పెరుగు మాంసం, చేపలు, జున్ను రాజ్మా, సెనగలు, బొబ్బర్లు, సాయంత్రం అల్పాహారంగా బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొక్కజొన్నలాంటివి ఇవ్వాలి.





### 15 నుంచి 25 ఏళ్ల వయసు

తక్కువ నూనె, తీపి, మసాలాలతో రుచికరమైన స్నాక్స్ వండే విధానాలను నేర్చుకుని పిల్లల మనసు గెలవగలిగితే బజార్లో దొరికే ఫాస్ట్ ఫుడ్స్‌కు పిల్లలు ఆకర్షితులవకుండా ఉంటారు ˘అలాగే మాంసాహారం వండేటప్పుడు ఎక్కువ నూనెలో వేయించకుండా ఆవిరి మీద ఉడికించి ఇవ్వాలి మాంసాహారంతోపాటు కూరగాయలు కూడా ఇవ్వాలి ఆహారంలో తగినంత పీచు పదార్థం ఉండేలా చూసుకుంటే పోటీన్ ఫుడ్ వల్ల మలబద్ధకం తలెత్తకుండా ఉంటుంది ఉదయం అల్పాహారంలో బ్రెడ్, శాండ్‌విచ్‌లకు బదులుగా గోధుమ రవ్వతో చేసిన పెసలతో చేసిన పొంగల్, పెసరట్టు, రాగి, క్యారట్ ఇడ్లీ లాంటివి ఇవ్వాలి కేకల తయారీలో డ్రై ఫ్రూట్స్, పళ్ల ముక్కలు ఎక్కువగా వాడాలి బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొలకలు అందుబాటులో ఉంచాలి ఫ్రిజ్ ట్రేలలో చాక్లెట్లు, బిస్కెట్లకు బదులుగా పళ్లు, సలాడ్లు, పాలు, గుడ్లు ఉంచాలి. ఎక్కువగా ఆటలాడుతూ ఉంటారు కాబట్టి రోజుకి కనీసం గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినేలా చూసుకోవాలి. ఉదయం, సాయంత్రం కలిపి కనీసం అర లీటరు పాలు తాగేలా చూసుకోవాలి ఉడికించిన సెనగలు, బొబ్బర్లు ఎక్కువ సమయంపాటు శక్తినిస్తాయి. కాబట్టి బాస్కెట్‌బాల్, క్రికెట్‌లాంటి ఆటల్లో పాల్గొనే పిల్లలకు వీటిని శ్నాక్స్‌గా ఇస్తూ ఉండాలి. టీనేజ్‌లో... కొంతమంది టీనేజర్లు...మరీ ముఖ్యంగా అమ్మాయిలు బరువు పెరిగిపోతామనే బెంగతో తగినంత ఆహారం తీసుకోకుండా పోషక లో?ిలకు గురవుతూ ఉంటారు. ఇలాంటి టీనేజర్లను కనిపెట్టి తల్లులు పౌష్టికాహారం వల్ల భవిష్యత్తులో ఒరిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించాలి చిన్న వయసు నుంచే శరీరానికి పోషకాలు అందిస్తూ గర్భం దాల్చే సమయానికి శరీరాన్ని ఎలా సన్నద్ధం చేయాలో, అలా చేయకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో వివరించాలి ఉదయం అల్పాహారం స్కిప్ చేయకుండా చూసుకోవాలి తగినంత క్యాల్షియం, పోటీన్ తీసుకుంటూ వ్యాయామం చేస్తే ఎత్తు పెరగటంతో?ిటు, చక్కటి శరీర సౌష్టవం కూడా సొంతమవుతుంది.

### 45 ఏళ్ల నుంచి వృద్ధాప్యం వరకూ...

ఈ వయసు స్త్రీలలో హార్మోన్ల స్రావాలు తగ్గిపోతాయి కాబట్టి శరీరం కాల్షియంను శోషించుకునే శక్తి కోల్పోతుంది. ఫలితంగా ఎముకలు, కీళ్ల నొప్పులు మొదలవుతాయి. పురుషుల్లో కండరాలు పటుత్వం కోల్పోతాయి కాబట్టి క్యాల్షియంను సప్లిమెంట్ల రూపంలో తీసుకోవటం అవసరం. దీంతోపాటు మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజ లవణాల సప్లిమెంట్లను వైద్యుల సూచనమేరకు వాడాలి˘ఈ వయస్కుల్లో కంటి చూపు, జ్ఞాపకశక్తి తగ్గిపోతూ ఉంటుంది. బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే కాలిఫ్లవర్, క్యారెట్, చిలకడ దుంపలు, గుమ్మడికాయ మొదలైనవి తీసుకోవాలి˘వాల్‌నట్స్, బాదం కూడా ఎక్కువగా తినాలి.

# వెళ్లొద్దామా భూటాన్.. తక్కువ ధరలోనే ఐఆర్సీటీసీ ప్యాకేజీ..

సమ్మర్లో టూర్ వెళ్దామని వెళ్లలేకపోయారా? దగ్గరలోని ఏదైనా టూరిస్ట్ స్పాట్ కి.. అవకాశం ఉంటే వేరే దేశానికి వెళ్లాలని ఆలోచన చేస్తున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. మన పొరుగు దేశమైన భూటాన్ ను సందర్శించడానికి భారతీయ రైల్వేకు చెందిన ఐఆర్సీటీసీ కొత్త ప్యాకేజ్ ను తీసుకొచ్చింది. సాధారణంగా జూన్ లో స్కూళ్లు, కళాశాలలు రీ ఓపెన్ అవడం.. జూలైలో వర్షాలు బాగా కురుస్తాయి కాబట్టి ఎక్కడైనా టూర్ వెళ్లాలన్నా కాస్త ఇబ్బంది. అందుకే ఆగస్టులో అయితే కాస్త తీరిక దొరకుతుంది. సరిగ్గా ఆ నెలలోనే ఐఆర్సీటీసీ భూటాన్ టూర్ ప్యాకేజీని అందిస్తోంది. తక్కువ బడ్జెట్లో విదేశాలకు వెళ్లాలను ప్లాన్ చేసుకునే వారికి ఇది సరైన డెస్టినేషన్. స్నేహితులతో వెళ్లాలన్నా, కుటుంబాలతో, పిల్లలను తీసుకొని వెళ్లాలన్నా.. హనీమూన్ ట్రిప్ వేయాలన్నా ఇదే సరైన వేదిక. ఇక్కడ మీకు చూడటానికి చాలా ప్రదేశాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఐఆర్సీటీసీ భూటాన్ టూర్ కి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడూ చూద్దాం..



### ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్..

మీరు ఆగస్టు నెలలో భూటాన్‌కు ట్రిప్ ప్లాన్ చేస్తున్నట్లయితే, మీరు ఐఆర్సీటీసీ ప్యాకేజీని తీసుకోవచ్చు. వాస్తవానికి, ఆగస్టు నెలలో, ఐఆర్సీటీసీ 7 రాత్రులు, 8 పగళ్లు ప్రత్యేక ప్యాకేజీతో వచ్చింది. దీనిలో మీరు భూటాన్‌లోని 3 అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. ఐఆర్సీటీసీ ఈ ప్యాకేజీకి ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్ అని పేరు పెట్టింది. భూటాన్ విత్ కామాఖ్య టెంపుల్ ఎక్స్ చెన్నై ప్యాకేజీ పేరుతో ఈ టూర్ ఆగస్టు 15న చెన్నైలో ప్రారంభమవుతుంది.

### ఈ ప్యాకేజీలో ఇవి ఉంటాయి..

ఈ ప్యాకేజీలో మీరు పారో, పునాఖాతో పాటు భూటాన్ రాజధాని థింపూని సందర్శిస్తారు. ట్రావెలింగ్ మోడ్ విషయానికి వస్తే మీరు విమానంలో భూటాన్ చేరుకుంటారు. మీరు ఇండిగో ఎయిర్‌లైన్స్, డ్రక్ ఎయిర్ విమానాల ద్వారా చెన్నై నుంచి గౌహతి మీదుగా పారోకి ప్రయాణిస్తారు. విమాన టికెట్ ఎకానమీ క్లాస్‌గా ఉంటుంది. ఈ ప్యాకేజీలో మీరు త్రీ స్టార్ హోటల్‌లో బస చేసే అవకాశం ఉంటుంది. ఇందులో మీరు పారోలో 3 రాత్రులు, థింపులో 2 రాత్రులు, పునాఖా, గౌహతిలో ఒక్కొక్క రాత్రి గడుపుతారు. మూడు భోజనాలు ఈ ప్యాకేజీలో ఉంటాయి. ఇందులో 7 బ్రేక్‌ఫాస్ట్‌లు, 7 లంచ్‌లు, 7 డిన్నర్లు ఉంటాయి.

### ఏం చూస్తామంటే..

ఈ ప్యాకేజీలో, మీరు సైట్‌ను వీక్షించడానికి రోలర్ కోస్టర్/కోస్టర్‌పై వెళ్తారు. సైట్ సీన్‌లో ప్రవేశ టికెట్ కూడా ఉంటుంది. ప్యాకేజీలో మీరు థింపు, పారో, పునాఖాలోని అనేక ప్రదేశాలను చూడగలుగుతారు. అలాగే, తిరిగి వచ్చినప్పుడు గౌహతిలోని కామాఖ్య ఆలయాన్ని కూడా సందర్శిస్తారు. ఈ ప్యాకేజీలో ఇంగ్లీష్ మాట్లాడే టూర్ గైడ్ కూడా ఉంటుంది. ఇది కాకుండా, టూర్ మేనేజర్ సర్వీస్, భూటాన్ కోసం అనుమతి, భూటాన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఫీజు, టీసీఎస్, జీఎస్టీ వంటివి ప్యాకేజీలోనే కవర్ అవుతాయి.

### ప్యాకేజీ ధర..

షేరింగ్ ప్రాతిపదికన ముగ్గురు వ్యక్తులు ఈ ప్యాకేజీని బుక్ చేసుకుంటే, ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.87,800. అదేవిధంగా ఇద్దరు వ్యక్తుల ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.92,000. ఎవరైనా ఈ ప్యాకేజీని ఒకే వ్యక్తికి మాత్రమే బుక్ చేస్తే, అతను రూ. 1,06,500 చెల్లించాలి. పిల్లలకు ఈ ప్యాకేజీ ధర రూ.74,500 నుంచి రూ.68,900. మీరు ఐఆర్సీటీసీ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో మీరు ఐఆర్సీసీటీసీ కార్యాలయానికి వెళ్లవలసి ఉంటుంది.

# చల్లని బీర్ తాగితే .. చక్కని ఆరోగ్యం..అధ్యయనాలు ఏం చెబుతున్నాయో తెలుసా..

మనలో చాలా మంది బీరు తాగడం గురించి భిన్నాభిప్రాయాలను కలిగి ఉంటారు.కొందరు బీరు తాగే వ్యక్తులపై ఏకంగా తాగుబోతులనే ముద్ర వేస్తూ ఉంటారు.అయితే బీరు తాగడం వల్ల మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.ఎక్కువ మోతాదులో బీరు తీసుకోవడం వల్ల శరీరానికి నష్టమే అయినప్పటికీ తగిన మోతాదులో బీరును తీసుకుంటే శరీరానికి చాలా మంచిదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

వాతావరణం హాట్ హాట్‌గా ఉన్నప్పుడు ఒక చల్లని బీర్ కొడితే ఎలా ఉంటుంది? ఆ మజాయే వేరు కదా! అవును, మరి. మజాగానే ఉంటుంది. అయితే దాని టేస్ట్ తెలిసిన వారికే ఆ మజా అందుతుంది. లేదంటే అందదు. అంటే డ్రింకింగ్ అలవాటు ఉన్నవారైతేనే బీర్ టేస్ట్‌ను ఎంజాయ్ చేయగలుగుతారని అర్థం. కానీ మోతాదుకు మించి తాగితే బీర్‌తోనూ అనర్థాలు తప్పవు, బీర్ తాగడం అనేది ఇప్పుడు చాలా మాములు విషయం అయిపోయింది, ఒకప్పుడు మందు తాగాలంటే అది చాలా పెద్ద తప్పుగా భావించేవారు, కాని ఇప్పుడు ఫ్రెండ్స్ కలిసిన, క్రికెట్ మ్యాచ్ ఉన్న, పండగలకి చుట్టాలు వచ్చిన, వీకెండ్ అయిన ఖచ్చితంగా బీరు పొంగాల్సిందే అన్నట్టుగా మారిపోయింది కాలం. ఫ్రెండుకు జాబొచ్చినా.. గర్ల్ ఫ్రెండ్ హ్యాండిచ్చినా.. ఇంటికి సుట్టమొచ్చినా.. రాకరాక వానొచ్చినా.. మస్తు..ఖుషీగా ఓపెన్ చేసేది బీర్ బాటిలే. అవును.. బాధైనా, సంతోషమైనా, వేడుకైనా, వేదనైనా బీర్తో షేర్ చేసుకోవడం మనోళ్లకు బాగా అలవాటైపోయింది. అయితే.. బీర్ తాగితే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నాయి కొన్ని స్టడీలు. బావొచ్చినా, బంధువొచ్చినా ఆఖరికి బాధొచ్చినా బీర్ తో వెల్ కమ్ చెప్తారు. చాలామంది. ఇంటికొచ్చిన చుట్టానికి బీర్ తో మర్యాద చేయకపోతే అదొక నామోషీ అని ఫీలవుతుంటారు. మద్యపానం ఆరోగ్యానికి హానికరం .. థియేటర్లో సినిమా స్టార్టవడానికి ముందు ఈ యాడ్, ముఖేష్ యాడ్ ఉండాల్సిందే. కానీ.. మనోళ్లు అవన్నీ పట్టించుకుంటరా? ఇంటర్వెల్ కాంగనే... బయటికి పోయి ఓ దమ్ము గుంజి వస్తారు.. సినిమా అయిపోయి ఇంటికి వెళ్లేటప్పుడు మధ్యలో వైన్? షాపునకు వెళ్లి చల్లటి బీరు తాగి .. ఇంటికి వెళ్లిన తరువాత తల్లో.. పెళ్లామో అరుస్తారని అంతో.. ఇంతో తిని గుర్రుపెడుతారు.

బీర్? తాగితే పొట్ట రాదు..

బీర్ ప్రేమికులందరికీ ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ ఓ వార్త మోసుకొచ్చింది. బీరు తాగితే ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నాయని పరిశోధకులు తెలిపారు. ఈ విషయం ఆ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలిందట. బీర్ తాగితే.. పొట్ట పెరుగుతుందని చాలామంది అనుకుంటారు. అందుకే.. చాలాసార్లు బీర్ తాగాలని ఉన్నా.. పొట్ట వస్తుందేమో అని భయపడి ఇంకో మార్గం చూసుకుంటారు. అయితే.. బీర్ తాగితే పొట్ట రాదని ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైందని సైంటిస్టులు తెలిపారు. బీరులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఆ యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలతో పోరాడుతాయట. శరీరంలో క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఎంజైములతో బీర్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫైట్ చేసి వాటిని నాశనం చేస్తాయట. ఒరెగాన్ యూనివర్సిటీకి చెందిన సైంటిస్టులు చేసిన స్టడీలో ఈ విషయం తేలింది.



మెరుగైన కంటి చూపు కోసం బీర్ ?తాగితే....

గట్టిగా రెండు బీర్లు తాగితే... కళ్లు తిరుగుతాయి. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అని స్కూల్లో చదువుకున్న సోషల్ లెసన్ కళ్లముందు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఈ ముచ్చట పక్కకు పెడితే.. బీరు తాగడం వల్ల వయసు మీద పడిన తర్వాత వచ్చే దృష్టిలోపం సమస్య రాదట. కెనడాలో చేసిన స్టడీలో ఈ విషయం బయటపడింది. ప్రతిరోజూ ఓ గ్లాస్ బీర్ తాగితే.. కంటిచూపు మెరుగవుతుందట. శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు యాక్టివ్ గా పనిచేస్తాయట. అంతేకాదు బీర్ తాగినప్పుడు ఒత్తిడంతా పోతుందట. ఆ సమయంలో బ్లడ్ ప్రెషర్ కూడా అదుపులోకి వస్తుందట. ఇది ఎవరో చెప్పిన ముచ్చట కాదు.. హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు హైబీపీతో బాధపడుతున్న కొంతమందికి బీర్? తాగించి వారు చేసిన అధ్యయనంలో తేలింది.

బీర్ తాగితే గుండెపోటు రాదంట....

మనిషి పదికాలాల పాటు చల్లగా,ఆరోగ్యంగా ఉండాలంటే గుండె బాగుండాలి. దాని పనితీరులో ఏమాత్రం తేడా వచ్చినా... అంతే సంగతులు. బ్రిటీష్ మెడికల్ జర్నల్ పబ్లిష్ చేసిన ఓ ఆర్టికల్‌లో బీర్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 24.7 శాతం తగ్గుతుందని తేల్చారు. ఇందుకు కారణం ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు మేలు చేయడమేనట. లండన్ యూనివర్సిటీ వాళ్లు చేసిన అధ్యయనంలో ... బీర్ తాగడం వల్ల బెల్లీ ఫ్యాట్ వస్తుందనేది అబద్ధం అని తేలింది. కొవ్వు పెరగడం, పొట్ట రావడం సంగతి అటుంచితే... ఇందులోని ఫ్లేవనాయిడ్లు బరువు తగ్గించడానికి తోడ్పడుతాయట.

బీర్ తాగితే కిడ్నీలో రాళ్లు మాయం

శరీరానికి ఎంత ఫైబర్ అందితే.. బాడీఅంత దృఢంగా అవుతుంది. జీవక్రియలు అంత సక్రమంగా జరుగుతాయి. ఈవిషయం ఏ డాక్టరును అడిగినా చెప్తారు. అందుకే.. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్నఆహారం తీసుకొమ్మని సలహా ఇస్తుంటారు.అయితే.. బీర్లో ఫైబర్ పుష్కలంగా దొరుకుతుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. ఇక కిడ్నీల్లో రాళ్లతో బాధపడేవారికి డాక్టర్లు వీలైనంత ఎక్కువ నీళ్లు తాగమని చెప్తారు. దొరికితే కలుషితం కాని స్వచ్ఛమైన కల్లు తాగమని చెప్తారు. కల్లు దొరికితే ఓకే. కానీ... పట్నంలో నాణ్యమైన కల్లు దొరకదు కాబట్టి కిడ్నీల్లో రాళ్లతో బాధపడే వారికి అప్పుడప్పుడు

బీరు తాగమని సలహా ఇస్తారు.ఎందుకంటే బీర్లో రాళ్లు కరిగించే గుణాలున్నాయి. పొటాషియం, మెగ్నీషియం బీరులో పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్లు కరిగించడానికిసహాయపడతాయి.

బీర్ లో బీ విటమిన్?..

ఆరోగ్యంగా ఉండండి..రన్ అవుట్ కాకండి' అంటూ సిగరెట్ యాడ్లో రాహుల్ ద్రావిడ్ చెప్పేమాటలు గుర్తున్నాయా.... బీ-విటమిన్ తక్కువై ఆరోగ్యం విషయంలో కూడా రన్ అవుట్ కావొద్దంటే రోజుకో గ్లాసుబీర్ తాగమని చెప్తున్నారు పరిశోధకులు. బీర్? లో బి-విటమిన్? కంటెంట్? పుష్కలంగాఉంటుంది. కణాల ఆరోగ్యాన్ని బి-విటమిన్లు పెంచుతాయి. ఆరోగ్యానికి మాత్రమే కాదు..అందానికి కూడా బీర్ చాలా ఉపయోగపడుతుంది. వెంట్రుకల ఆరోగ్యం కోసం, పటుత్వం కోసం రకరకాల షాంపూలు, నూనెలు, ప్యాక్లు వాడి అలసిపోయారా? అయితే.. ఈ సారి బీర్ తో మీ జుట్టు కడిగిచూడండి. తేడామీరే గమనిస్తారు. అల్రెడీ మార్కెట్లో బీర్ షాంపూలు దొరుకుతున్నాయి కదా...

డయాబెటిస్...

బీర్లలో ఉండే ఆల్కహాల్ ఇన్సులిన్ సెన్సిటీవిటీని అధికం చేస్తుందట. దీని వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయట. 2011లో హార్వర్డ్? యూనివర్సిటీ పరిశోధకులు చేసిన ఓ రీసెర్చి ప్రకారం తరచూ తగిన మోతాదులో బీర్లను తాగుతున్న వారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు 25 శాతం వరకు తగ్గుముఖం పట్టాయట. బీర్లలో ఉండే సాల్యుబుల్ ఫైబర్ డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తుందట.ఏదైనా సరే మోతాదుగా తీసుకుంటే ఎటువంటి అనర్థాలు ఉండవు, మోతాదు మించితేనే అనారోగ్యం పాలు కావాల్సివస్తుంది, కాని బీరుని మితంగా తీసుకుంటే చాలా ఉపయోగాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఆరోగ్యంగా ఉన్న మగ లేదా ఆడ మనిషి రోజుకు 12 ఔన్సుల (దాదాపు 350 ఎంఎల్) మోతాదులో బీర్ తాగితే దాంతో ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయట. ఎన్ని బెనిఫిట్స్ ఉన్న తక్కువ మోతాదులో తాగితేనే అవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి, అదే పనిగా ఎక్కువ మోతాదులో బీర్లు తాగితే హార్ట్ సమస్యలతో పాటు, కిడ్నీ సమస్యలు వచ్చే ఆవకాశం ఉందని వైద్య నిపుణులు చెప్తున్నారు, సూపర్ స్టార్ రజినికాంత్ చెప్పిన్నట్టుగా భోజనం అయిన.. బీరు అయిన మితంగా తీసుకుంటేనే ఔషదం.... అమితంగా తీసుకుంటే విషం అని గుర్తుపెట్టుకోండి.

## మళ్లీ సిఎన్‌జి ధరల పెంపు ..!




న్యూఢిల్లీ : కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సిఎన్‌జి ధరలను మరోసారి పెంచింది. కిలో సిఎన్‌జి పై రూపాయి పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుండే అమలులోకి వచ్చాయి. ఈ తాజా పెంపుతో ఢిల్లీలో సిఎన్‌జి ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సిఎన్‌జి ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా, అనంతరం రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సిఎన్‌జి ధరలు పెరిగినట్లయింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదే పదే ప్రకటించిన కేంద్రం ... ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం రోజున పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

## ఇంటర్నెట్ పునరుద్ధరణ ఇరాన్ అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ

టెహ్రాన్ : అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఇరాన్‌లో గత కొన్ని నెలలుగా ఇంటర్నెట్ నిలిచిపోయింది. తాజాగా ఇంటర్నెట్ కనెక్టివిటీపై విధించిన ఆంక్షలను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక సైబర్‌స్పేస్ టాస్క్‌ఫోర్స్ తీసుకున్న నిర్ణయం మేరకు, రాబోయే రోజుల్లో ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించే ప్రణాళికలను ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇప్పటికే ఇంటర్నెట్ సదుపాయాన్ని పునఃప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఫాతిమా మొహజెరానీ మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. కాగా, రాబోయే రోజుల్లో ప్రజల న్యాయమైన హక్కు అయిన ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించగలమని ఆశిస్తున్నాము అని అధ్యక్షుడు డిఫెన్స్ మ్యూజియం గార్డెన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. దాదాపు 87 రోజులకి పైగా అక్కడ ఇంటర్నెట్ నిలిచిపోయింది.

## నేపాల్ ఆర్ఎస్‌పి ఛైర్మన్ లమిచానేతో ప్రధాని మోడీ భేటీ



న్యూఢిల్లీ : నేపాల్‌లో అధికారంలో ఉన్న రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఛైర్మన్ రబీ లామిచ్ఛనే ప్రధాని మోడీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో విదేశాంగ శాఖామంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రిలు పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా ఉమ్మడి, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పనిచేయాలన్న రబీ ఆకాంక్షను నేను స్వాగతిస్తున్నాను. మా పొరుగు దేశాల భాగస్వామ్యానికి వస్తే.. నేపాల్ మాకు ప్రధాన భాగస్వామి. భారత్ -- నేపాల్ మధ్య ఉన్న ఈ విశిష్టమైన, బహుముఖ సంబంధాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు మేము నేపాల్‌లోని కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాము' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## మమతాకు షాక్ : 58 ఎమ్మెల్యేలు తిరుగుబాటు

కోల్‌కతా : మమతాబెనర్జీకి భారీ షాక్ తగిలింది. టిఎంసి పార్టీలో చీలిక వచ్చింది. 58 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీపై తిరుగుబాటు చేశారు. టిఎంసి నిర్ణయాన్ని ఖాతరు చేయకుండా తిరుగుబాటు ఎమ్మెల్యేల తరపున అసెంబ్లీ ప్రతిపక్షనేతగా రితబ్రతా బెనర్జీని గుర్తించాలని అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ తిరుగుబాటు ఎమ్మెల్యేలందరికీ పార్టీ నుంచి సస్పెండ్ అయిన రితబ్రతా నాయకత్వం వహిస్తున్నారు. వీరందరినీ ఆయనే ప్రత్యేక బస్సులో అసెంబ్లీ వద్దకు తీసుకెళ్లి స్పీకర్‌కు లేఖ కూడా సమర్పించారు. ఎమ్మెల్యేల మద్దతు ప్రకారం రితబ్రతానే అసెంబ్లీ ప్రతిపక్షనేతగా స్పీకర్ ప్రకటిస్తే.. అసెంబ్లీలో టిఎంసికి ప్రతిపక్ష హోదా కూడా ఉండదు. కాగా, టిఎంసి శోభన్‌దేవ్ ఛట్టోపాధ్యాయను ప్రతిపక్షనేతగా ఎన్నుకోవడానికి మద్దతు ఇచ్చింది. అయితే టిఎంసి పార్టీలోని ఎమ్మెల్యేలు శోభన్‌దేవ్‌ని కాకుండా రితబ్రతను ప్రతిపక్షనేతగా మద్దతు ఇచ్చారు. దీంతో పశ్చిమబెంగాల్‌లో కొత్తగా ఈ పరిణామం ముందుకొచ్చింది.

## దేశపు బంగారాన్ని అమ్ముతున్నారా?

న్యూఢిల్లీ : డాలర్‌తో పోలిస్తే రూపాయి క్షీణిస్తోంది. ప్రస్తుతం డాలర్‌కు భారత కరెన్సీ విలువ 95 రూపాయలుగా ఉంది. ఈ నేపథ్యంలో దేశ విదేశీ మారక ద్రవ్య ఆస్తులను పరిరక్షించేందుకు భారతదేశపు బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించిందన్న ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం కేంద్రాన్ని ప్రశ్నించారు. తాజాగా ఇరాన్ యుద్ధం వల్ల కలిగే పరిణామాల నుండి విదేశీ మారక ద్రవ్య ఆస్తులను కాపాడుకోవడానికి రిజర్వు బ్యాంకు తన బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించి ఉండవచ్చని ఒక వార్తాకథనం వచ్చింది. ఈ కథనంపై కేజ్రీవాల్ స్పందించారు. మన దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టతనివ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'ఈ వార్త నిజమేనా? దేశపు బంగారాన్ని అమ్ముతున్నారా? ప్రభుత్వం అంతగా దివాళా తీసిందా? గత 76 ఏళ్లలో, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ దేశపు బంగారాన్ని ఎప్పుడూ అమ్మలేదు. ఇప్పుడు అమ్మింది అంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని అర్థమా? ప్రభుత్వం మాకు ఎందుకు ఏమీ చెప్పడం లేదు? దేశ పరిస్థితి ఏమిటి?' అని కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏదన్నా సందర్భం వచ్చినప్పుడు మోడీజీ తన బ్యాగ్ సర్దుకుని వెళ్ళిపోతానని చెబుతుంటారు. కానీ మనం ఇక్కడే ఉండాలి, ఈ దేశంలోనే జీవించాలి అని కేజ్రీవాల్ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన మోనిటరీ పాలసీ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణం, విస్తృత ఆర్థిక పరిస్థితులపై చర్చ జరగనుంది. జూన్ 5వ తేదీన ఆర్‌బిఐ గవర్నర్ విధాన నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.

## పెత్తనం చేస్తామంటే ఊరుకోం : పవన్ వ్యాఖ్యలపై కెటిఆర్

తెలంగాణ : 'నటుడిగా అభిమానిస్తాం.. సోదరుడిగా ఇంటికి వస్తే బిర్యానీ పెడతాం కానీ.. మా రాజకీయాల్లో పెత్తనం చేస్తామంటే ఊరుకోం- అని కెటిఆర్ హెచ్చరించారు. తెలంగాణపై ఎపి డిప్యూటి సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. దేశభక్తి, పోరాటాల గురించి తాము పవన్ కల్యాణ్ దగ్గర నేర్చుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. తెలంగాణ ఓజీ కెసిఆర్ అని స్పష్టం చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఉదయం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కెటిఆర్ మాట్లాడుతూ మీడియావారు వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. దేశంలో ఎవరైనా ఎక్కడైనా పార్టీ పెట్టుకోవచ్చని తెలిపారు. జనసేన కొత్తగా తెలంగాణలో పోటీ చేసేది ఏముందని అన్నారు. 2023 ఎన్నికల్లో బిజెపి తో కలిసి తెలంగాణలో పవన్ పోటీ చేశారని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను ఎవరూ అడ్డుకోలేదని.. ప్రజలే అడ్డుకున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం ఉగ్రవాదం కంటే ప్రమాదమని పవన్ కళ్యాణ్ అంటున్నారని... మరి మద్రాస్ నుంచి ఆంధ్ర వేరుపడాలని పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆత్మబలిదానం చేసుకున్నారు కదా అది కూడా ప్రాంతీయ వాదం అంటారా ? అని ప్రశ్నించారు. ప్రాంతీయ వాదం అంటే తెలంగాణకి రావాల్సిన పెట్టుబడులు గుజరాత్‌లో పెట్టుకున్నారు.. మరి జాతీయవాదం ముసుగులో చేస్తున్న ఆర్థిక ప్రాంతీయ వాదం కరెక్టేనా ? అని నిలదీశారు. ప్రధాని మోడి కేవలం గుజరాత్‌కు పిఎంగా వ్యవహరించడం కరెక్టేనా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదని గతంలో పవన్ కల్యాణ్ అన్నారని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం రోజు హైదరాబాద్‌కు వచ్చి సభ పెడతానంటే ఎలా ? అని ప్రశ్నించారు. దేశభక్తి గురించి పవన్ కల్యాణ్ తమకు నేర్పించాల్సిన అవసరం లేదని అన్నారు. తెలంగాణ భూమిపుత్రుల జాగీరే అని స్పష్టం చేశారు. 'నటుడిగా అభిమానిస్తాం.. సోదరుడిగా ఇంటికి వస్తే బిర్యానీ పెడతాం కానీ.. మా రాజకీయాల్లో పెత్తనం చేస్తామంటే ఊరుకోం- అని కెటిఆర్ హెచ్చరించారు. మొన్ననే అంత కష్టపడి విడిపోయాం కదా.. మళ్లీ మీ పెత్తనం ఎందుకు అని నిలదీశారు.

# చమురు ధర దిగొచ్చేదెలా?




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏం చెప్పినా హార్మూజ్ జలసంధి ఇప్పట్లో తెరుచుకో బోదని అందరికీ అర్థమైంది. అమెరికాకూ, ఇరాన్‌కూ మధ్య సాగుతున్న ఎడతెగని లడాయి పర్యవసానంగా ముడిచమురు, సహజవాయు దిగుమతులు అస్తవ్యస్తమై ఇంధన ధరలు తారస్థాయిలో పెరిగిపోతున్నాయి. మన దేశంలో కేవలం 11 రోజుల వ్యవధిలోనే ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ(ఓఎంసీ)లు నాలుగోసారి సోమ వారం ఉదయం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేశాయి. ఇంతవరకూ ఈ పెరుగుదల లీటర్‌కు సగటున రూ. 8 ఉంది. నిజానికి రూ.28 నుంచి రూ. 33 వరకూ పెంచితే తప్ప నష్టాల భర్తీ సాధ్యపడదని నిపుణులు సెలవిస్తున్నారు. అందులో సగమో, అంతకన్నా కాస్త తక్కువో పెంచకతప్పదనేది కూడా వారి మాటే. యుద్ధం మొదలైనాక వాటి ధరలు 30 శాతం పెరిగినా మన దేశంలో దాదాపు 74 రోజులపాటు ఓఎంసీలు 'పెద్ద మనసు'తో రూ. లక్షా 20 వేలకోట్లకుపైగా నష్టాన్ని భరించాయి. 'ఒక దేశం--పలు ఎన్నికలు' జనానికి చేసే మేలుగా దీన్ని చూడాలి! అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే చమురు ధరలు కళ్లెం తెంచుకున్న గుర్రం మాదిరి పరుగులంకించుకున్నాయి. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'ఫ్రీడమ్ 250' పేరిట శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీలో అమెరికా రాయబారిగా ఉంటున్న సెర్జియో గోర్ నేరుగా తమ అధ్యక్షుడు ట్రంప్‌కు ఫోన్ చేసి ఆ సంభాషణలు అందరికీ వినిపించారు. 'భారత్ నాపై వంద శాతం భరోసా పెట్టుకోవచ్చు. ఏ సాయం కావాల్సివచ్చినా ఎక్కడికి ఫోన్ చేయాలో వారికి తెలుసు' అంటూ ట్రంప్ చెప్పుకుపోయారు. 'నేను ప్రధాని మోదీకి పెద్ద ఫ్యాన్‌ను' అని కూడా అన్నారు. కానీ దురదృష్టమేమంటే మన చమురు కష్టాలకు ట్రంపే కారకుడు. తన నిర్వాకం ఫలితంగా ముడి చమురు, సహజవాయు ధరలు పెరిగి అన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుతుంటే, ఆర్థిక వ్యవస్థలు పతనమవుతుంటే... చవగ్గా రష్యా అమ్మజూపే చమురు కొనడానికి వీల్లేదంటూ మూర్ఖపు ఆంక్షలు విధిస్తున్నది ఆయనగారే. మధ్యమధ్యన 'ఈ నెల్లాళ్లూ కొనుక్కోండి... ఈ రెండు వారాలూ ఓకే' అంటూ బిచ్చంవేస్తున్నట్టు సడలిస్తున్నదీ ఆయనే. ఇప్పుడైతే పూర్తి స్థాయి ఆంక్షలు అమల్లో ఉన్నాయి. ముడి చమురు అవసరాల్లో 90 శాతం దిగుమతులపైనే ఆధారపడే దేశంగా మనం చమురు దిగుమతి దేశాల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాం. హార్మూజ్‌ను కాదని, ఎర్ర సముద్రంవైపునుంచి దిగుమతి చేసుకుందామనుకున్నా యుద్ధ భీతితో ఇన్సూరెన్సు సంస్థలు నౌకల బీమా ప్రీమియంను భారీగా పెంచేశాయి. రవాణా చార్జీలూ అంతే. ఇదంతా ఓఎంసీలకు తడిసిమోపెడవుతున్న మాట వాస్తవమే. ఎవరి మస్తిష్కం ఎలా ప్రకోపిస్తుందో, దాని పర్యవసానాలేమిటో తెలియని వర్తమానంలో మనం దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించుకోక తప్పదు. ముడి చమురు, సహజవాయు నిల్వలను పెంచుకోవటం, దిగుమతులకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, చమురు, సహజవాయు నిక్షేపాల వెలికితీతను పెంచుకునే అవకాశాలు చూడటం ప్రధానం. వీటితోపాటు అర్థరహితమైన ఆంక్షలతో ఇబ్బంది పెడుతున్న అమెరికాను ప్రశ్నించటం కూడా తక్షణావసరం. శరవేగంగా విస్తరిస్తున్న మన ఆర్థిక వ్యవస్థకు చేటుతెచ్చేలావుంటున్న మతిమాలిన హుకుంలు కట్టిపెట్టమని చెప్పటం ముఖ్యం. 'మేం సన్నిహిత మిత్రులం...' అని చెప్పే అమెరికా కబుర్లు ఆచరణలో నిగ్గుతేలేది ఇలాంటపుడే. ఇంధన ధరల పెరుగుదల పాపంలో రాష్ట్రాల వాటా కూడా ఉంది. పెట్రో ధరలవల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యులు విలవిల్లాడుతున్నా విలువ ఆధారిత పన్ను (వ్యాట్) పేరుతో దోపిడీ చేయటం కొన్ని రాష్ట్రాలు ఆపటంలేదు. పర్యవసానంగా చమురు ధర మరింత మండిపోతోంది. ఢిల్లీలో రూ. 99. 51 ఉన్న పెట్రోల్ ఆంధ్ర ప్రదేశ్‌లో రూ.118వరకూ ఉండటంపై బాబు సర్కారు ఏం చెబుతుంది? బీజేపీ సర్కార్లున్నచోట రూ. 114 వరకూ ఉంటే, పొరుగునున్న తమిళనాట రూ. 107.80 ఉంది. మరి ఏపీ ప్రజలు చేసుకున్న పాపం ఏమిటి? ఈ కష్టకాలంలో జనానికి చేతనైతే సాయపడాలి. పనిలో పనిగా దోచుకునే అతి తెలివి కట్టిపెట్టాలి.

# ఆకాశానికి ఇంధన రేట్లు

**పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపు**

**రాష్ట్రంలో అత్యధికంగా లీటర్ పెట్రోల్ రూ.118.39, డీజిల్ రూ.106.11**

**తాజాగా లీటరు పెట్రోల్‌పై రూ.2.86, డీజిల్‌పై రూ.2.83 వడ్డన**

**ఫలితంగా వినియోగదారులపై ఏడాదికి రూ.8 వేల కోట్లు భారం.. సగటు సామాన్యుల జీవనంపై తీవ్ర ప్రభావం**

**సామాన్యుడి నడ్డి విరుస్తూ చోద్యం చూస్తున్న చంద్రబాబు సర్కారు**



అమరావతి: రాష్ట్రంలోని వినియోగదారులపై మరోసారి ఇంధన పిడుగు పడింది. గడిచిన పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపుతో సామాన్య, రవాణా రంగం కుదేలవుతోంది. దాదాపు పెట్రోల్‌పై రూ.7.98, డీజిల్‌పై రూ.7.75 పెరగడంతో తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంధన రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. రోజులు వ్యవధిలోనే నిత్యం పెరుగుతూ బడుగు జీవుల జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. రాష్ట్రంలో రోజుకు 9 వేల కిలో లీటర్ల పెట్రోల్, 20 వేల కిలోలీటర్ల డీజిల్ వినియోగం కనిపిస్తోంది. ప్రస్తుతం పెరిగిన ఇంధన రేట్లతో సామాన్యులపై ఏడాదికి పెట్రోల్‌పై రూ.2,600 కోట్లు, డీజిల్‌పై రూ.5,400 కోట్లు వెరసి మొత్తం రూ.8వేల కోట్లు భారం మోపుతోంది.

### పది రోజుల్లో నాలుగు సార్లు పెంపు..

రాష్ట్రవ్యాప్తంగా ఇంధన రేట్లు భారీగా పెరగ్గా.. అత్యధికంగా శ్రీసత్యసాయి జిల్లాలో లీటరు పెట్రోల్ రూ.118.39, డీజిల్ రూ.106.11 వరకు ఎగబాకింది. పదిరోజుల కిందట లీటరు పెట్రోల్ రూ.109.74, డీజిల్ రూ.97.47గా ఉంది. ఈ నెలలోనే వరుసగా 15, 19, 24, 25 తేదీల్లో రేట్లు పెంచడంతో దాదాపు డీజిల్, పెట్రోల్‌పై సగటున రూ.8(జిల్లాలను బట్టి రేట్లు మారతాయి) వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది.

### ఫుల్ ట్యాంక్ నిల్..

ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన రేట్లు పైపైకి ఎగబాకుతుంటే మరోవైపు వాహనాలకు ఫుల్ ట్యాంక్‌పై పరిమితులు విధిస్తుండడం కొసమెరుపు. రేట్లు పెంచినప్పుడు దానికి తగ్గట్టుగా ఇంధనం సరఫరా చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైనట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పుడు ఒక లావాదేవీకి కేవలం 200 లీటర్లకు మాత్రమే పరిమితి కొనసాగుతోంది. ఇక్కడ వాణిజ్య వాహనాలు, సరుకు, ప్రజా రవాణా వాహనాలు సగటున 350--400 లీటర్ల కంటే ఎక్కువ ఇంధన ట్యాంక్ సామర్థ్యంతో నడుస్తాయి. కానీ, ప్రభుత్వం 200 లీటర్ల లోపే కట్టడి చేస్తుండడంతో పదేపదే పెట్రోల్ బంకుల వద్ద సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### డీలర్లు నోటీసులా?

200 లీటర్లకు మించి ఇంధనాన్ని ఒకే లావాదేవీలో నింపితే డీలర్లకు ఆయిల్ కంపెనీలు ఆటోమేషన్ సిస్టమ్ ద్వారా నోటీసులు జారీ చేసి, విక్రయాలను నిలిపివేస్తుంటే ప్రభుత్వం వేడుక చూస్తోంది. ఫలితంగా డీలర్లతో పాటు పెట్రోల్ బంకుల్లో పని చేసే సిబ్బంది జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోంది. పైగా ఆస్పత్రులు, ఆక్వా, వ్యవసాయం, బోరువెల్స్ నిర్వహణలో జనరేటర్లు వినియోగించే వారికి అరకొర ఇంధనం అందిస్తే తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇంధన రంగంలో ఇన్ని సమస్యలు ఉన్నా.. చంద్రబాబు ప్రభుత్వం పరిష్కార మార్గాలు చూపకుండా.. ఇష్టారీతిన ఇంధన ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోంది.

# యువత నిరసన




దేశాన్ని షేక్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ(సిజెపి) విస్ఫోటనం ఇక్కడి యువతలో, ముఖ్యంగా నిరుద్యోగుల్లో గూడుకట్టుకున్న నిరసనాగ్నికి ప్రతిరూపం. కాగా సిజెపి ఎత్తుకున్న సోషల్ మీడియా ఉద్యమం లావాలా ఎగసిపడుతుండటం, తక్కువ సమయంలోనే అత్యధిక ఫాలోవర్లతో సంచలనం కలిగించడం పట్ల కేంద్రంలో పాలక బిజెపికి గంగవెర్రులెత్తుతోంది. సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను చంపేస్తామంటూ బెదిరింపులు, ఆ పార్టీ అధికారిక వెబ్‌సైట్ తొలగింపు, ఎక్స్ ఖాతా నిలిపివేత, ఇన్‌స్టాగ్రాం హ్యాకింగ్ వంటివి చకచకా జరిగిపోవడానికి వెనుక కేంద్ర బిజెపి జోక్యం కనిపిస్తుంది. ఒక విద్యార్థి నిర్వహిస్తున్న సోషల్ మీడియా ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఎంతగానో భయపడుతోందని ఈ చర్యలు రూఢి పరుస్తున్నాయి. వ్యక్తిగతంగా నరేంద్ర మోడీ, పార్టీగా బిజెపి సోషల్ మీడియా ద్వారానే అమిత ప్రచారం పొంది అధికారంలోకొచ్చారన్నది జగద్విదితం. విద్వేషాలను ఆ వేదికలుగానే రెచ్చగొట్టాయి. సోషల్ మీడియాను అంతగా ఉపయోగపెట్టుకున్న బిజెపి నిరసనలన్నా, ప్రశ్నించడమన్నా తట్టుకోలేదు. అందుకే సోషల్ మీడియాకు హద్దులు కావాలని కోరుకుంటోంది. అందులో భాగంగా సిజెపి ప్రచారాన్ని అణచివేత, నిర్బంధాలతో నియంత్రిస్తోంది. సిజెపి సోషల్ మీడియా ఖాతాల స్తంభన రాజ్యాంగ విరుద్ధం. ప్రజాస్వామ్య హననం. భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం. అందుకే కేంద్రం చర్యలపై ప్రతిపక్షాలు, హక్కుల కార్యకర్తలు, సోషయల్ మీడియా యాక్టివిస్టులు, యువత నుంచి ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఈ నెల 15న ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా నిరుద్యోగులను బొద్దింకలు (కాక్రోచ్)తో పోల్చుతూ వ్యాఖ్యానించిన 48 గంటల్లో బోస్టన్‌లో చదువుతున్న అభిజీత్ సిజెపి పేరిట సోషల్ మీడియా వేదికగా సెటైరికల్ (వ్యంగ్య) పోస్టులతో ఉద్యమం లేవదీశారు. నిరుద్యోగం, ప్రభుత్వాల విధానాల లక్ష్యంగా ప్రచారం సాగిస్తున్నారు. ధనవంతులు, కుటుంబ నేపథ్యం, విద్రోహ ప్రసంగాలను నిరసించారు. కొన్ని రోజుల్లోనే ఆ ఉద్యమానికి దేశంలోని యువత లక్షల్లో ఆకర్షితులయ్యారు. సిజెపి ఇన్‌స్టాలో ఫాలోవర్ల సంఖ్య వారం రోజుల్లోనే రెండు కోట్లకు చేరడాన్ని బట్టి యువతలో, నిరుద్యోగుల్లో అసంతృప్తి, నిరసన, ఆగ్రహం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. బెంబేలెత్తిన మోడీ ప్రభుత్వం సిజెపి ఉద్యమంపై ఉక్కుపాదం మోపింది. తనకు ఇష్టం లేని వారిపై జాతి వ్యతిరేకులుగా పాకిస్తాన్, చైనా ఏజెంట్లుగా ముద్ర వేయడం బిజెపి, పరివారానికి అలవాటే. సిజెపిపైనా అదే అస్త్రం ప్రయోగించారు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు. సిజెపిపైనా, అభిజీత్‌పై పాక్ ముద్ర వేశారు. ఆ పార్టీ ఫాలోవర్లు పాకిస్తాన్, బంగ్లాదేశ్ వారుగా హిందూ మతోన్మాద పడిగట్టు పదాలతో వాక్చాపల్యానికి పోయారు. దానికి అభిజిత్ ఆధారాలతో సహా తిప్పికొట్టారు. తన ఫాలోవర్లలో 94 శాతం ఇండియా వారేనని భౌగోళిక సమాచారాన్ని వెల్లడించి బిజెపి ప్రభుత్వానికి కంగు తినిపించారు. అయినాసరే, నిరసన గొంతు నొక్కేందుకే బిజెపి సర్కార్ ఉపక్రమించడం ద్వారా ప్రజాస్వామిక హక్కులను కాలరాసేందుకే నిర్ణయించుకోవడం ఆందోళనకరం. బిజెపి పుష్కరకాల ఏలుబడిలో నిరుద్యోగం ఎప్పటికప్పుడు కొత్త రికార్డులు బద్దలు కొడుతోంది. అధికారంలోకి రాకముందు మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని హామీ ఇచ్చి మాట తప్పారు. మేక్ ఇన్ ఇండియా, వికసిత్ భారత్ వంటివి నిరుద్యోగులను వెక్కిరిస్తున్నాయి. ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఎఫ్‌డిఐలు, పెట్టుబడులు కార్పొరేట్లకే లాభిస్తున్నాయి. వాళ్ల కోసమే లేబర్ కోడ్లు. ప్రభుత్వరంగంలో కొత్త రిక్రూట్‌మెంట్‌లు లేవు. డిజిల్ పేరిట ఉద్యోగాలు రద్దవుతున్నాయి. అవినీతి, నీట్ పరీక్ష పేపర్ లీకేజీల వంటివి సరేసరి. ఈ విధానాలపై యువతలో, నిరుద్యోగుల్లో అసహనం తీవ్రమవుతోంది. సిజెపి రేపిన సంచలనం సారాంశం ఇదే.

# బ్లాక్ శారీలో సన్నని న డుము.. అందాల జ్యోతి స్టన్నింగ్ లుక్

**గ్లామర్ వరల్డ్ లో ఎంతోమంది అప్సరసల నడుమ పోటీని తట్టుకోవడం అంత చిన్న విషయం కాదు.**





గ్లామర్ వరల్డ్ లో ఎంతోమంది అప్సరసల నడుమ పోటీని తట్టుకోవడం అంత చిన్న విషయం కాదు. ఇక వారిలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జ్యోతి పూర్వాజ్, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు హాట్ టాపిక్గా మారాయి. బ్లాక్ ట్రాన్స్‌పరెంట్ శారీలో ఆమె కనిపిస్తున్న తీరు చూస్తుంటే, ట్రెడిషనల్ వేర్‌లో కూడా గ్లామర్‌ను ఎలా ఎలివేట్ చేయాలో ఆమెకు బాగా తెలుసనిపిస్తోంది. అతిగా చేయకుండా, కేవలం తన చూపులతోనే కుర్రకారును ఆకట్టుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోల్లో జ్యోతి తన నేచురల్ బ్యూటీని చాలా చక్కగా ప్రజెంట్ చేసింది. విరబోసిన జుట్టు, సింపుల్ మేకప్, మెడపై ఉన్న చిన్న టాటూ ఆమె లుక్‌కు ఒక మోడ్రన్ టచ్ ఇచ్చాయి. ముఖ్యంగా కెమెరా వైపు చూస్తూ ఆమె ఇస్తున్న స్మైల్ ఫోటోలకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నేటి జనరేషన్ ఫ్యాషన్ ట్రెండ్స్‌ను ఫాలో అవుతూనే, శారీ కట్టులో ఉండే ఆ హుందాతనాన్ని ఎక్కడా తగ్గకుండా చూసుకుంది. డీసెంట్ అప్పీల్‌తోనే గ్లామర్ డోస్ పెంచవచ్చని ఈ క్లిక్స్‌తో నిరూపించింది. జ్యోతి పూర్వాజ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె ప్రయాణం చాలా బలన్స్ గా సాగుతోంది.

బుల్లితెరపై నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఆ తర్వాత వెండితెరపై కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన నటనతో ఆడియన్స్‌ను అలరిస్తోంది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలు చేయడానికే ఆమె ప్రాధాన్యత ఇస్తోంది దస్ట్రీలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, తనకంటూ ఒక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడంలో ఆమె సక్సెస్ అయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జ్యోతికి మిలియన్ల కొద్దీ ఫాలోయింగ్ ఉంది. ఆమె షేర్ చేసే ప్రతి ఫోటో కూడా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. నటిగానే కాకుండా ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఆమె ఎదుగుతోంది. ఫిట్‌నెస్ విషయంలో ఆమె తీసుకుంటున్న జాగ్రత్తలు ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన లుక్స్‌తో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని చూపిస్తూ ఫ్యాన్స్‌ను థ్రిల్ చేస్తోంది. ముఖ్యంగా యువతలో ఆమెకు ఉన్న క్రేజ్ ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది. మరి అమ్మడు ఈ గ్లామర్ తో ఎలాంటి ఆఫర్లు అందుకుంటుందో చూడాలి.

# ఆ బయోపిక్ లో సాయి పల్లవి తప్ప మరో ఆప్షనే లేదట!



భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన గాన కోకిల ఎం.ఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌పై ఇండస్ట్రీలో మళ్లీ చర్చలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఫైనల్ చేసినట్టు వస్తున్న సమాచారం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మధ్యలో పలు పేర్లు వినిపించినప్పటికీ, మేకర్స్ మాత్రం సాయి పల్లవిని తప్ప మరెవరినీ ఈ పాత్ర కోసం పరిగణనలోకి తీసుకోవడంలేదని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, రాక్‌లైన్ వెంకటేష్ సంయుక్తంగా నిర్మించనున్నారని సమాచారం. ఇటీవల ఈ బయోపిక్ నుంచి సాయి పల్లవి తప్పుకుందనే వార్తలు, అలాగే ఆమె స్థానంలో రుక్మిణి వసంత్‌ను తీసుకున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే ఈ వార్తలన్నింటినీ మేకర్స్ పూర్తిగా ఖండించినట్టు తెలుస్తోంది. ఎం.ఎస్ సుబ్బులక్ష్మి లాంటి గొప్ప వ్యక్తిత్వాన్ని తెరపై ప్రతిబింబించాలంటే సాయి పల్లవి లాంటి నటి అవసరమని టీమ్ గట్టిగా నమ్ముతోందట. ఆమె నటనలో ఉన్న సహజత్వం, క్లాసికల్ లుక్, డెడికేషన్ లాంటి క్వాలిటీస్ ఆమెను ప్రత్యేకంగా నిలబెడతాయని భావిస్తున్నారు. అందుకే ఈ ప్రాజెక్ట్‌లో ఆమెనే కొనసాగిస్తున్నామని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబర్ 2026 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. మొదట ఈ సినిమా త్వరగా స్టార్ట్ అవుతుందని భావించినప్పటికీ, సాయి పల్లవి ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ షెడ్యూల్‌ను వాయిదా వేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో, ఈ పాత్ర కోసం సాయి పల్లవి ప్రత్యేకంగా కర్ణాటక సంగీతంలో శిక్షణ తీసుకుంటోందన్న సమాచారం కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబర్ 2026 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. మొదట ఈ సినిమా త్వరగా స్టార్ట్ అవుతుందని భావించినప్పటికీ, సాయి పల్లవి ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ షెడ్యూల్‌ను వాయిదా వేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఈ పాత్ర కోసం సాయి పల్లవి ప్రత్యేకంగా కర్ణాటక సంగీతంలో శిక్షణ తీసుకుంటోందన్న సమాచారం కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ బయోపిక్‌ను తెరకెక్కించనుండటం ఈ ప్రాజెక్ట్‌కు మరో బలంగా మారింది. జెర్సీ వంటి భావోద్వేగభరితమైన సినిమాతో తన కథన శైలిని నిరూపించుకున్న ఆయన, ఎం.ఎస్ సుబ్బులక్ష్మి జీవితాన్ని కూడా అదే స్థాయిలో ఎమోషనల్ గా, నిజాయితీగా చూపిస్తాడనే నమ్మకం ప్రేక్షకుల్లో ఉంది. ఇక సంగీత దర్శకుడు అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించనుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఒక గొప్ప సంగీత విద్వాంసురాలి జీవితం నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమా కావడంతో మ్యూజిక్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించనుంది. మొత్తానికి, సాయి పల్లవి లాంటి ప్రతిభావంతమైన నటి ఈ బయోపిక్‌లో ప్రధాన పాత్ర పోషించడం, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, అనిరుధ్ సంగీతం ఇవన్నీ కలిసివచ్చి ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ఆసక్తికరంగా మార్చుతున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, త్వరలోనే మేకర్స్ నుంచి క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# వారణాసి తర్వాత మహేష్ ప్లాన్ అదే!



**ఇదిలా ఉంటే వారణాసి తర్వాత మహేష్ బాబు ప్లాన్స్ మరింత యాంబీషస్‌గా కనిపిస్తున్నాయి.**

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్‌లో కీలక మలుపు తిరిగే ప్రాజెక్ట్‌గా వారణాసి నిలవబోతోందనే అంచనాలు ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు పూర్తి స్థాయి పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేయని మహేష్, ఈ సినిమాతో తన ఇమేజ్‌ను నేషనల్ నుంచి గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లాలని చూస్తున్నారు. ముఖ్యంగా రాజమౌళి దర్శకత్వం ఈ ప్రాజెక్ట్‌కు భారీ క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది. రాజమౌళి సినిమాలకు ఉన్న అంతర్జాతీయ గుర్తింపు దృష్ట్యా, వారణాసి మహేష్ బాబుకు కేవలం సినిమా కాకుండా ఒక కెరీర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్‌గా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్టార్ హీరో సంచలన నిర్ణయం! గుంటూరు కారం తర్వాత మూడేళ్ల గ్యాప్ అయితే ఈ జర్నీలో మహేష్ కెరీర్లో మూడేళ్ల గ్యాప్ వచ్చింది. గుంటూరు కారం తర్వాత మహేష్ నుంచి ఇంత పెద్ద గ్యాప్ తీసుకోవడం రిస్క్‌గా కనిపించినా, తర్వాత వస్తుంది రాజమౌళి సినిమా కాబట్టి అది తన మార్కెట్ ను, క్రేజ్ ను, ఫాలోయింగ్ ను పెంచుతుందే తప్పించి ఏ మాత్రం రిస్క్ అనుకోవడానికి లేదు. రాజమౌళి ప్రాజెక్ట్స్‌కు సహజంగానే ఎక్కువ సమయం పడుతుండటంతో, ఈ గ్యాప్‌ను ఫ్యాన్స్ కూడా అంగీకరిస్తున్నారు. అంతేకాదు, సినిమా రిలీజ్ అయ్యే సమయానికి ఈ వెయిటింగ్ పీరియడ్ మరింత ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచే ఫ్యాక్టర్‌గా మారవచ్చు. ూాఇజవతీఅంవఎవత్ మూడేళ్లలో మూడు సినిమాలు ఇదిలా ఉంటే వారణాసి తర్వాత మహేష్ బాబు ప్లాన్స్ మరింత యాంబీషస్‌గా కనిపిస్తున్నాయి. మూడేళ్లలో మూడు సినిమాలు రిలీజ్ చేయాలనే టార్గెట్ తో ఆయన ముందుకెళ్తున్నట్టు టాక్. ఇది కేవలం బిజీ షెడ్యూల్ మాత్రమే కాకుండా, మార్కెట్‌ను నిరంతరం యాక్టివ్‌గా ఉంచే వ్యూహంగా భావిస్తున్నారు. వారణాసి తర్వాత మహేష్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఓ ప్రాజెక్ట్, అలాగే ఏషియన్ సునీల్ తో మరో సినిమా చర్చల్లో ఉండటం గమనార్హం. ఒకేసారి పలు ప్రాజెక్టులను ప్లాన్ చేయడం ద్వారా గ్యాప్‌లను తగ్గించడమే కాకుండా, విభిన్న జానర్లతో ఆడియన్స్‌ను ఆకట్టుకోవాలని మహేష్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్టులకు ఎవరు దర్శకత్వం వహిస్తారనేది ఇంకా ఫైనల్ కాకపోవడం ఆసక్తిని పెంచుతోంది. - రూ.3000 కోట్ల డైరెక్టర్‌పై కన్నేసిన టాలీవుడ్ హీరో డిమాండ్ ఇక రెమ్యునరేషన్ అంశం కూడా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. వారణాసి తర్వాత పెరిగే మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఆయన భారీ పారితోషికం డిమాండ్ చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. వారణాసి సక్సెస్ అయితే, ఆయన మార్కెట్ విలువ భారీగా పెరిగే అవకాశం ఉండటంతో, ఈ హైక్ నిర్మాతలపై బడ్జెట్ ప్రెజర్‌ను పెంచే అవకాశముంది. ఇదే సమయంలో, స్టార్ మార్కెట్ పెరిగితే రికవరీ కూడా అదే స్థాయిలో ఉండే అవకాశం ఉండటంతో, నిర్మాతలు కూడా ఈ రిస్క్‌ను అంగీకరించడానికి అవకాశాలున్నాయి. . ఒక్కసారే భోజనం అయితే ఈ మొత్తం ప్లాన్‌లో అత్యంత కీలకమైంది రాజమౌళితో సినిమా చేసిన తర్వాత వచ్చే ప్రాజెక్టులపై భారీ అంచనాలు ఏర్పడటం సహజం. గతంలో పలువురు స్టార్ హీరోలు ఈ ప్రెజర్‌ను ఫేస్ చేసినప్పటికీ, వాళ్లలో ఎక్కువ మంది ఫ్లాపులనే ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహేష్ తర్వాతి ప్రాజెక్టులు, వాటి ఎంపికపై మరింత జాగ్రత్త వహించాల్సిన అవసరముందని అంతా అభిప్రాయపడుతున్నారు. మరో వైపు మార్కెట్ ఎక్స్‌పాన్షన్ విషయంలో కూడా మహేష్ బాబు స్పష్టమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్టు తెలుస్తోంది. వారణాసి తర్వాత నార్త్ ఇండియా మరియు ఓవర్సీస్ మార్కెట్లపై ఫోకస్ పెంచే అవకాశం ఉంది. రాజమౌళి బ్రాండ్ వల్ల వచ్చే విజిబిలిటీని ఉపయోగించుకుని, తన తర్వాతి సినిమాలను కూడా పాన్ ఇండియా లెవల్‌లో ప్లాన్ చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, వారణాసి మహేష్ బాబు కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, ఆయన భవిష్యత్ దిశను నిర్ణయించే కీలక ప్రాజెక్ట్‌గా మారనుంది.

# ‘మైసా’ కోసం రష్మిక రిస్క్.. 80 అడుగుల ఎత్తు నుంచి జంప్






పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకునే కథానాయికల్లో రష్మిక ముందు వరుసలో ఉంటారు. తాజాగా ఆమె మరోసారి నటనపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. తాను నటిస్తోన్న ‘మైసా’ కోసం మునుపెన్నడూ లేనివిధంగా కష్టపడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన సవాలుతో కూడిన స్టంట్స్ గురించి ‘మైసా’ డైరెక్టర్ రవీంద్ర పుల్లె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. “రష్మిక పోషిస్తున్న పాత్ర పేరు ‘మైసా’. చాలా ప్రభావవంతమైన పాత్ర. ఆమె ప్రదర్శించే కోపం, ఆవేశం ఈ సినిమాకు హైలైట్. ఇటీవలే కేరళలోని అతిరపల్లి జలపాతం వద్ద ఒక క్లిష్టమైన యాక్షన్ సీన్ చిత్రీకరించాం. రష్మిక డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకారు. ఆ సమయంలో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. అయినా విరామం తీసుకోకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఆమె నిబద్ధత చూసి చిత్రబృందమంతా ఆశ్చర్యపోయింది” అని తెలిపారు. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందినట్లు డైరెక్టర్ వెల్లడించారు. బ్యాంకాక్‌లో వారం రోజుల పాటు ప్రతిరోజూ 8 గంటల పాటు కఠినమైన యుద్ధ విద్యలను నేర్చుకున్నట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్, గిరిజన పోరాట పద్ధతులను కలిపి ఈ సినిమా కోసం ఓ కొత్తతరహా యాక్షన్ శైలిని డిజైన్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

# అల్లరి నరేష్ ఫిట్‌నెస్ సీక్రెట్.. ఒక్కసారే భోజనం



**టాలీవుడ్ సీనియర్ హీరో అల్లరి నరేష్ తన కామెడీతోనే కాదు, తన లీన్ ఫిజిక్‌తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు.**

టాలీవుడ్ సీనియర్ హీరో అల్లరి నరేష్ తన కామెడీతోనే కాదు, తన లీన్ ఫిజిక్‌తోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు. ఇన్నేళ్లయినా ఆయన బాడీ షేప్ ఏమాత్రం మారకపోవడం వెనుక ఒక కఠినమైన డైట్ ప్లాన్ ఉంది. రోజుకు కేవలం ఒక్క పూట మాత్రమే భోజనం చేసే పద్ధతిని ఆయన పాటిస్తున్నారు. ఆహారంపై పెద్దగా ఆకర్షణ లేకపోవడమే తన ఫిట్‌నెస్ రహస్యమని, లీన్ బాడీని మెయింటైన్ చేయడం కోసమే ఈ క్రమశిక్షణతో ఉన్నానని ఆయన వెల్లడించారు. ఆ వివరాలు చూద్దాం.. స్టార్ హీరో సంచలన నిర్ణయం! రోజుకు ఒక్క పూటే భోజనం: అల్లరి నరేష్ ఫిట్‌నెస్ విషయంలో చాలా స్ట్రిక్ట్. ఆయన రోజుకు ఒకేసారి హుందాగా భోజనం చేస్తారు. అంటే మధ్యాహ్నం లంచ్ చేస్తే, రాత్రి డిన్నర్ చేయరు. ఒకవేళ రాత్రికి ప్లాన్ ఉంటే మధ్యాహ్నం స్కిప్ చేస్తారు. ఇలా చేయడం వల్ల బాడీలో అనవసరమైన ఫ్యాట్ చేరకుండా ఉంటుందని ఆయన నమ్ముతారు. దాదాపు 90 శాతం సమయం ఆయన ఇదే పద్ధతిని ఫాలో అవుతూ తన బరువును అదుపులో ఉంచుకుంటారు. జ్యూస్‌లకు, కొబ్బరి నీళ్లకు దూరం చాలామంది ఫిట్‌నెస్ కోసం జ్యూస్‌లు, కొబ్బరి నీళ్లు వంటివి ఎక్కువగా తీసుకుంటుంటారు. కానీ నరేష్ మాత్రం వీటికి దూరంగా ఉంటారట. ఆయనకు ఆహారం పట్ల అంతగా క్రేజ్ లేకపోవడం కూడా ఒక ప్లస్ పాయింట్ అని చెప్పాలి. కేవలం తనకు అవసరమైన పోషకాలు అందేలా ఒకే పూట తింటూ, మిగతా సమయమంతా చాలా తక్కువ క్యాలరీలతో సరిపెట్టుకుంటారు. దీనివల్ల ఆయన ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. వర్కౌట్స్ అంటే ఇలా ఉండాలి: కేవలం డైట్ మాత్రమే కాదు, వర్కౌట్స్ విషయంలోనూ నరేష్ తనదైన స్టైల్ ఫాలో అవుతారు. సిక్స్ ప్యాక్ లేదా పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం ర్యాంకింగ్ లెగ్ రైజెస్, బ్యాక్ ఎక్స్‌టెన్షన్స్ వంటి వ్యాయామాలు చేస్తారు. కండలు పెంచి బాడీని బల్క్ చేయకుండా, ఎప్పుడూ లీన్ గా ఉండటానికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు. అందుకే ఆయన ఏ రోల్‌లో నటించినా ఆ పాత్రకు త్వరగా సెట్ అయిపోతారు. వరుస సినిమాలతో బిజీ: నరేష్ ప్రస్తుతం కెరీర్ పరంగా ఫుల్ జోష్‌లో ఉన్నారు. ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో “కనక దుర్గ” అనే డివోషనల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. ఇది కాకుండా, మే 29న “ఆల్కహాల్” అనే సినిమాతో మన ముందుకు రాబోతున్నారు. ఇందులో రుహానీ శర్మ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఒక నటుడిగా నిలదొక్కుకోవాలంటే టాలెంట్‌తో పాటు ఫిట్‌నెస్ కూడా చాలా ముఖ్యం. అల్లరి నరేష్ పాటిస్తున్న ఈ ‘వన్ మీల్ ఏ డే’ పద్ధతి అందరికీ సాధ్యం కాకపోయినా, ఆయన చూపిస్తున్న క్రమశిక్షణ మాత్రం అభినందనీయం. కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూనే, తన హెల్త్ విషయంలో ఇంత కేర్ తీసుకోవడం వల్లే ఆయన సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ అదరగొడుతున్నారు. ఇక మరి ఆయన రాబోయే సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటాయో చూడాలి!

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .